విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ
స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా
రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 12 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 23 మంగళవారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE -12 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 23 TUESDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00

# మీకు రెండు ఇళ్లు ఉంటే ఒక దానిని కాంగ్రెస్ లాక్కుంటుంది: మోదీ



లఖ్‌నవూ: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు ఇళ్లు ఉన్న వారి నుంచి ఒక ఇంటిని లాక్కుంటుందని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన 'సంపద పునఃపంపిణీ' ప్రకటనను ఉద్దేశిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో నిర్వహించిన పార్టీ బహిరంగ ర్యాలీలో మోదీ పాల్గొని ప్రసంగించారు.''కాంగ్రెస్ యువరాజు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీకు ఎంత ఆస్తి ఉంది, ఎన్ని ఇళ్లు ఉన్నాయి అని విచారణ జరుపుతామన్నారు. మీకు పూర్వీకుల ఇల్లు ఉండి, మరో ఫ్లాట్ కూడా ఉంటే వాటిలో ఒకటి లాగేసుకుంటారు. ఇది మావోయిస్టు, కమ్యూనిస్టు భావజాలం. వాటినే కాంగ్రెస్ భారతదేశంలో అమలుచేయాలనుకుంటుంది. నేను దేశ ప్రజలను హెచ్చరిస్తున్నాను. ఇండియా కూటమి దృష్టి మీ సంపాదన, ఆస్తులపై పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎవరెవరు ఎంత సంపాదిస్తున్నారు, ఎవరికి ఎన్ని ఆస్తులు ఉన్నాయో, అమ్మానాన్నలకు, అక్కచెల్లెళ్లకు ఎంత బంగారం ఉందో విచారణ చేస్తామని కాంగ్రెస్ అంటోంది." అని ప్రధాని మండిపడ్డారు. ఈ రాజవంశీయులు దేశ ప్రజలను దోచుకొని తమ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకున్నారని పరోక్షంగా సోనియాగాంధీ కుటుంబాన్ని ఉద్దేశిస్తూ అన్నారు. ప్రజలను దోచుకోవడం వారి జన్మహక్కు అనుకుంటున్నారని మోదీ విమర్శించారు.

**'ఇలాంటి సీఎంను చూసి గర్విస్తున్నా'.. యోగిపై ప్రధాని ప్రశంసలు**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.భాజపా నేతృత్వంలో రాష్ట్రం 'ఆత్మ నిర్భర్ భారత్- ఆత్మ నిర్భర్ సేన'కి హబ్‌గా మారుతోందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అలీఘఢ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న మోదీ ప్రసంగించారు.''బుల్డోజర్ అని యోగి ఆదిత్యనాథ్‌ను పేర్కొనే వారికి ఒక్కటే చెప్పదలచుకున్నా. పరిశ్రమల కోసం యోగి ప్రభుత్వం కృషి చేసినట్లుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఎవరూ చేయలేదు. ఒక జిల్లా.. ఒకే ఉత్పత్తి మిషన్ దేశానికి గౌరవాన్ని తీసుకొస్తోంది. ఇటువంటి ముఖ్యమంత్రి నా సహచరుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నా'' అని వ్యాఖ్యానించారు.భారత్‌ను అవినీతి, కుటుంబ రాజకీయాల నుంచి దూరం చేసే సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమయంలో మీ ఓట్లు ఎంతో విలువైనవని, మళ్లీ భాజపాను గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదం కోసమే తాను రాష్ట్రానికి వచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌తో పాటు సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌పైనా విమర్శలు గుప్పించారు. హస్తం పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

## ఓ దుర్మార్గుడు ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నాడు: చంద్రబాబు



శృంగవరపుకోట: రాష్ట్రంలో ప్రతి చోటా 'వైకాపా ఓడిపోవాలి' అనే నినాదమే వినిపిస్తోందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఇప్పటి వరకు ఎన్నో తుపాన్లు చూశామని మే 13న రాబోయే తుపానులో వైకాపా కొట్టుకుపోయి..బంగాళాఖాతంలో కలిసిపోవాలని అన్నారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. వైకాపా పాలనలో మహిళలకు రక్షణ కరవైందన్నారు. వైకాపా ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న గుంటూరుకు చెందిన కోవూరు లక్ష్మి అనే మహిళ వేలు కోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రస్తావించారు. వైకాపా అరాచక పాలన పోవాలనే ఆమె ఈ సాహసం చేశారని అన్నారు.''కర్నూల్‌లో అబ్దుల్ కుటుంబం వైకాపా పెట్టే బాధలు తట్టుకోలేక రైలు కింద పడి చనిపోయింది. ఒక అరాచక శక్తి, ఓ దుర్మార్గుడు ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నాడు. జగన్ ఓ అహంకారి. ఎవరైనా తమకు అన్యాయం జరిగిందంటే వారిని మరింత బాధపెడుతున్నారు. చివరికి హత్య చేస్తున్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీకి కూడా ఇబ్బందులు సృష్టించారు. ఈ రాష్ట్రంలో చట్టం లేదు. న్యాయం లేదు. జగన్ ఓ సైకో. ఈ ప్రభుత్వంలో రాష్ట్రమంతా గంజాయి, డ్రగ్స్, చీప్ లిక్కర్ మయమైపోయింది. ఒక వ్యక్తి స్వార్థం కోసం.. రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు" అని చంద్రబాబు మండిపడ్డారు.

# ఏపీలో అంతా మాఫియా మయమే: షర్మిల



సంతనూతలపాడు: సీఎం జగన్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. అలాంటి వారు అధికారంలో ఉంటే రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు.సొంత బాబాయినే హత్య చేసిన వారిని జగన్.. తన పక్కనే పెట్టుకుంటున్నారని, పిలిచి మరీ టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. ఎక్కడ చూసినా మాఫియా మయమే అయ్యిందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో షర్మిల మాట్లాడారు.''వైకాపా హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. చక్కెర నుంచి పెట్రోల్ వరకు ఇలా సామన్య ప్రజలపై మోయలేని భారం పడుతోంది. జగన్ బటన్ నొక్కి ఇచ్చేది రూ.10 అయితే.. తిరిగి రూ.100 వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. పేద కుటుంబానికి ఏడాదికి రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తాం. రూ. 5 లక్షలతో ఇల్లు కట్టించి ఇస్తాం. వృద్ధుల పింఛను రూ.4 వేలు, వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతాం. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా, రాష్ట్రానికి రాజధాని నిర్మించాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ మళ్లీ బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి" అని షర్మిల అన్నారు.

## 8 ఏళ్ల జీతం 4 వారాల్లో తిరిగివ్వాలా?.. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తాం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఉపాధ్యాయ నియామక ప్రక్రియ ద్వారా నియమితులైన 26 వేల మంది ఉద్యోగాలను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు.ఉద్యోగాలను రద్దు చేయడంతో పాటు.. వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలన్న కోర్టు ఆదేశాలను సవాలు చేస్తామని తెలిపారు. ఉద్యోగాలు కోల్పోయిన వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర బెంగాల్‌లోని రాయ్‌గంజ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మమత పాల్గొన్నారు. ఈసందర్భంగా కోర్టు తీర్పుపై మీడియాతో మాట్లాడారు. "ఉపాధ్యాయ నియామక ప్రక్రియను పూర్తిగా రద్దు చేయడం చట్ట విరుద్ధం. ఉద్యోగాలు కోల్పోయిన వారికి అండగా నిలబడతాం. వారికి న్యాయం జరిగేవరకు పోరాడతాం. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తాం. ఉద్యోగాలు కోల్పోయిన వారు అధైర్యపడొద్దు" అని మమత అన్నారు. పైగా 8 ఏళ్ల వేతనాన్ని కేవలం 4 వారాల గడువులో చెల్లించడం ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. కొందరు భాజపా నేతలు న్యాయవ్యవస్థను, న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్నారంటూ ఆరోపించారు.

**వాళ్లకెలా తెలిసింది?**

భాజపా నేత సువేందు అధికారి పార్టీ కార్యకర్తలతో ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "సోమవారం వరకు వేచి చూడండి.. కీలక పరిణామం చోటుచేసుకుంటుంది. దాంతో ఆ పార్టీ ఇక కోలుకోలేదు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలను ఉటంకిస్తూ మమత.. కోర్టు తీర్పు రాకముందే వారికెలా తెలిసిందంటూ మమత ప్రశ్నించారు. తాను చేసిన వ్యాఖ్యలపై సువేందు అధికారి వివరణ ఇచ్చారు. ఆ పార్టీలో తిరుగుబాట్లు, అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అలా అన్నానని వివరణ ఇచ్చారు. మరోవైపు కోర్టు ఇచ్చిన తీర్పును ఆ పార్టీ స్వాగతించింది. అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగిందని పేర్కొంది.ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్రస్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కలకత్తా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టంచేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీని కింద ఉద్యోగాలు దక్కించుకున్న టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది.

# ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత



విజయవాడ: ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. రిజల్ట్స్ విడుదల సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు.బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది.96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు.

**ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు**

ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు.

## 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతి: 14 ఏళ్ల బాలిక కేసులో సుప్రీం అసాధారణ తీర్పు



దిల్లీ: అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతించింది.దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని తీర్పు వెలువరించింది.మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఈ నెల ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈ మేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది.ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. ''ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించడం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది" అని ఆ నివేదికలో పేర్కొంది.దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది. సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచారా బాధి తులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది.ఆ సమయందాటితేన్యాయస్థానంఅనుమతి తప్పనిసరి.

## ప్రభుత్వం మారినప్పుడల్లా పరిశ్రమలు తరలిపోకుండా ప్రత్యేక చట్టం



అమరావతి: తమ పార్టీ అధికారంలోకి వచ్చాక వైకాపా హయాంలో అదృశ్యమైన యువతుల ఆచూకీ కనుక్కొని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి మండలం కాజాలోని ఏఆర్ అపార్టుమెంట్ వాసులతో ఆయన సమావేశమై మాట్లాడారు. తమపై తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై న్యాయ విచారణ జరిపి ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్ వాసులు పలు సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం మారినప్పుడల్లా పరిశ్రమలు తరలిపోకుండా ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామన్నారు. పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలను చట్టబద్ధం చేస్తామని తెలిపారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## పసివాళ్ల ఆహారంతో ఆటలా!

తొమ్మిదేళ్లనాటి మ్యాగీ నూడిల్స్ వివాదం నుంచి బయటపడి రెండు వారాలు గడిచాయో లేదో... నెస్లే కంపెనీ మెడకు కొత్తగా సెరిలాక్ తగువు చుట్టుకుంది. ఈసారి దీని మూలం మన దేశంలో కాదు, స్విట్జర్లాండ్‌లో వుంది. భిన్న రకాల ఉత్పత్తుల ద్వారా లాభాల రూపంలో ఏటా వేలాదికోట్ల రూపాయలు తరలించుకుపోతున్న బహుళజాతి సంస్థలకు ఇక్కడి ప్రజల ఆరోగ్యం విషయంలోగానీ... ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలపైగానీ పెద్దగా పట్టింపు వుండదని చాలామంది చేసే ఆరోపణ. అడపా దడపా వెల్లడవుతున్న అంశాలు వాటిని బలపరిచేవిగానే వుంటున్నాయి. భారత్‌లో పసివాళ్ల ఆకలి తీర్చడానికి తల్లులు ఉపయోగించే సెరిలాక్‌లో అధిక శాతం చక్కెరవుంటున్నదని స్విట్జర్లాండ్‌లోని స్వచ్ఛంద సంస్థ 'పబ్లిక్ ఐ' మరో సంస్థ అంతర్జాతీయ బేబీ ఫుడ్ యాక్షన్ నెట్‌వర్క్ (ఐబీ–ఫాన్)తో కలిసి గురువారం బయటపెట్టాక దేశం నివ్వెరపోయింది. నెస్లే సంస్థ ఒక్క భారత్‌లో మాత్రమే కాదు, యూరప్ దేశాలతోపాటు ఆఫ్రికా, లాటిన్ అమెరికా, దక్షిణాసియా దేశాల్లో కూడా సెరిలాక్ విక్రయిస్తోంది. కానీ యూరప్ దేశాల పిల్లల కోసం తయారుచేసే సెరిలాక్‌కూ, వేరే దేశాల్లో విక్రయించే సెరిలాక్‌కూ చాలా వ్యత్యాసం వుంది. యూరప్ దేశాల్లో విక్రయించే సెరిలాక్‌లో అసలు చక్కెర పదార్థాలే వాడని నెస్లే... ఇతరచోట్ల మాత్రం యధేచ్ఛగా వినియోగిస్తున్నట్టు 'పబ్లిక్ ఐ' తెలిపింది. మూడేళ్లలోపు పిల్లలు తినే ఆహార పదార్థాల్లో కృత్రిమంగా తీపిని పెంచే సుక్రోజ్, ఫ్రక్టోజ్ వంటి పదార్థాలేవీ కలపరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది. పసిపిల్లల ఆహారోత్పత్తుల్లో కృత్రిమ తీపి పదార్థాలు, అదనపు చక్కెర వుండరాదన్నది 2022 సంవత్సర ప్రధాన నినాదం కూడా. కానీ దురదృష్టమేమంటే మన దేశం వాటి వినియోగాన్ని అనుమతిస్తోంది. తమ చిన్నారులకు అవసరమైన ప్రొటీన్‌లు, విటమిన్లు, ఐరన్ తదితర పోషకాలు లభిస్తాయన్న ఆశతో తల్లులు సెరిలాక్ వంటి ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. గత అయిదేళ్లుగా సెరిలాక్‌లో కృత్రిమ తీపి పదార్థాల వాడకాన్ని 30 శాతం తగ్గించామని నెస్లే కంపెనీ తాజా వివాదం తర్వాత సంజాయిషీ ఇస్తోంది. మంచిదే. కానీ అసలు వాడరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్నప్పుడు ఈ తగ్గించటమేమిటి? ఇన్ని దశాబ్దా లుగా వాటిని ఎందుకు కొనసాగించినట్టు? ఇది తప్పించుకునే ధోరణి కాదా? నెస్లే సంస్థ సంగతలావుంచి అసలు మన దేశంలో అమ్ముడవుతున్న బహుళజాతి సంస్థల ఉత్పత్తుల్లో తగిన ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో చూసి నియంత్రించాల్సిన ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఐ) ఏమైనట్టు? ఎక్కడో స్విట్జర్లాండ్‌లోని స్వచ్ఛంద సంస్థలు వివిధ దేశాల్లో విక్రయించే సెరిలాక్ ఉత్పత్తుల నమూనాలను సేకరించి నిగ్గుతేల్చే వరకూ ఆ సంస్థ గాఢ నిద్రపోయిందా అనే సందేహం రావటం సహజం. పసివాళ్లకు అందించే ఆహారంలో పరిమితికి మించి చక్కెర లేదా ఉప్పు ఎక్కువైతే వారి ఆరోగ్యానికి ఎంతో హాని కలుగుతుందనీ, చిన్న వయసునుంచే తీపి పదార్థాలకు వారు అలవాటుపడతారనీ నిపుణులంటారు. ఈ పదార్థాలు ఊబకాయాన్ని పెంచుతాయని, పిల్లలు శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధ వ్యాధులు, కేన్సర్, మధు మేహంవగైరా వ్యాధులకు లోనవు తారని హెచ్చరిస్తారు. మన పిల్లల్లో ఇటీవలకాలంలో ఊబకాయం లక్షణం పెరుగుతున్నదని అనేక సర్వేలు గొంతు చించుకుంటున్నాయి కూడా. అయినా నియంత్రణ వ్యవస్థల చెవులకు సోకలేదు. ఒక అంచనా ప్రకారం కేవలం సెరిలాక్ అమ్మకాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా నెస్లే సంస్థ ఏటా వంద కోట్ల డాలర్ల (రూ. 8,400 కోట్లు)కుపైగా ఆర్జిస్తోంది. ఇందులో భారత్, బ్రెజిల్ దేశాల వాటాయే 40 శాతం వుంటుందని అంటారు. ఇంతగా లాభాలొచ్చే ఉత్పత్తి విషయంలో తగిన జాగ్రత్తలు తీసు కోవాలనీ, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలనీ నెస్లేకు తెలియదా? పోనీ అన్నిచోట్లా ఇలానే చేస్తే అజ్ఞానమో, నిర్లక్ష్యమో అనుకోవచ్చు. కానీ ధనిక దేశాల్లో ఒకరకంగా, వర్ధమాన దేశాల్లో మరో విధంగా ద్వంద్వ ప్రమాణాలు పాటించటం ఏ వ్యాపార నీతి? ఆహార ఉత్పత్తులు, శీతల పానీయాలు తదితరాల విషయంలో ఏమరుపాటు పనికిరాదు. వాటిని ఎప్పుడో ఒకసారి పరీక్షించి చూసి వదిలేయకూడదు. నిర్ణీత కాలపరిమితుల్లో నిరంతరం వాటి నమూనాలను పరీక్షిస్తూ వుండాలి. మనం తినే తిండి ఆరోగ్యదాయకమేనా, సురక్షితమేనా అని మాత్రమే కాదు... ఉత్పత్తిదారు చెప్పుకుంటున్నవిధంగా అందులో పోషకాలున్నాయో లేదో గమనించాలి. ప్రమాణాలకు అనుగుణంగా లేనివాటిని నిర్దాక్షిణ్యంగా మార్కెట్ నుంచి తొలగించాలి. ప్రపంచంలో చైనా తర్వాత మన దేశమే అతి పెద్ద మార్కెట్. అందుకే బహుళజాతి సంస్థలు సినీతారలనూ, క్రీడా దిగ్గజాలనూ తమ బ్రాండ్ అంబాసిడర్లుగా రంగంలోకి దించి ప్రకటనలతో ఊదరకొడుతూ అచిరకాలంలోనే లాభాల బాట పడుతుంటాయి. ఆ ఉత్పత్తుల్ని వాడటం ఆధునికతకూ, ఉత్తమాభి రుచికీ నిదర్శనమని బ్రాండ్ అంబాసిడర్లు చెప్తే మోసపోవటానికి మన మధ్యతరగతి ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది. 2015లో మ్యాగీ నూడిల్స్‌లో అత్యంత హానికరమైన సీసం, మోనోసోడియం గ్లూటామేట్ వంటి పదార్థాలున్నాయని వెల్లడైనప్పుడు గగ్గోలైంది. తీరా తొమ్మిదేళ్లు గడిచాక జాతీయ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కమిషన్ మ్యాగీ నూడిల్స్ విషయంలో కేంద్రం నిర్ణయం సరికాదని ఈనెల మొదటివారంలో తోసిపుచ్చింది. నెస్లేకు క్లీన్‌చిట్ ఇచ్చింది. భవిష్యత్తులో సెరిలాక్ విషయంలోనూ ఇదే జరుగుతుందా? ఇతరత్రా అంశాల మాటెలావున్నా హానికారక ఆహార పదార్థాలు మార్కెట్‌లోకి రాకుండా చూడాల్సిన కనీస బాధ్యత తమకున్నదని కేంద్ర ప్రభుత్వం గుర్తించటం అవసరం.

## విశాఖపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ గా వంగూరి గణేశ్వరరావు నియమితులయ్యారు



విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు విశాఖపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ గా నన్ను వంగూరి గణేశ్వరరావు నియమించినందుకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శ్రీ లోకేష్ గారికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చం నాయుడు గారికి, శ్రీ బుచ్చి రాంప్రసాద్ గారికి, ఇమని సూర్యనారాయణ గారికి ధన్యవాదాలు, అలాగే నాకు ఇప్పటివరకు సహాయ సహకారాలు అందించిన మిత్రులు కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను,

## అభివృద్ధికి, సంక్షేమానికి పట్టం కట్టండి

భీమవరం, ,ఏప్రియల్ 22 (రాయల్ జర్నలిజం):నియోజవర్గ ప్రజలు అభివృద్ధికి, సంక్షేమానికి పట్టం కట్టాలని రాష్ట్రప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఏడవ వార్డులో సోమవారం సాయంత్రం జరిగిన రజకుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నాడు నేడు కూడా తాను రజకుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేసానని గుర్తు చేశారు. కుల ,మత రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఇందులో భాగంగా నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కు చెందిన విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్య ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి వారికి రిజిస్ట్రేషన్ పట్టాలను కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ



పథకాలు కొనసాగుతాయని అన్నారు. అదే మాదిరిగా భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు మరో అవకాశాన్ని ప్రజలు తనకు అఖండ మెజార్టీతో ఇవ్వాలని ఆయన కోరారు. అదే మాదిరిగా నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, కొట్టాడా యేసు, కొట్టాడ సత్యనారాయణ, మురపాక రమేష్ గూడూరి రాధాకృష్ణ, చల్లబోయిన సూర్యప్రకాష్, వాసర్ల ప్రవీణ్, సింహాచలం, వేగేష్ణ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



భీమవరం, ,ఏప్రియల్ 22రాయల్ జర్నలిజం): డా. బి.వి. రాజు ఫౌండేషన్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, భీమవరం వారి విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ "నావిగాటింగ్ ది ఫ్యూచర్ విత్ గ్రీన్ ఎనర్జీ రిసోర్సెస్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్ , ఎమిషన్ – ఫ్రీ వెహికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్" అను అంశం పై వారం రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం హైబ్రిడ్ మోడ్లో నిర్వహిస్తున్నదని అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు తెలియజేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను, అధ్యాపకులను, పరిశోధకులను ఒక ఉమ్మడి వేదికపైకి తీసుకురావడం ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశంగా పర్కొంటూ, ప్రపంచం లోని ఆధునిక సంకేతికతను వాటి వినియోగాన్ని వివిధ రంగాల నుండి వచ్చిన నిపుణుల ద్వారా తెలుసుకొని, ఆచరించి కాలానుగుణంగా ఇంజనీరింగ్ సైన్స్ మరియు స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్ %ం% ఎమిషన్ – ఫ్రీ వెహికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో మార్పులు తీసుకుని రావచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ మాట్లాడుతూ ఇటువంటి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వలన అధ్యాపకులు మరియు నిపుణుల మధ్య పరస్పర సంబంధం ఏర్పడుతుంది అని అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు 373 రిజిస్టర్ అయ్యారని, వారిలో – తిరుచ్చి, వరంగల్, –కాలికట్ మరియు – రూర్కెలా మొదలగు విద్యా సంస్థల నుండి 341 మంది ఆన్లైన్ లో పాల్గొంటున్నారని, మిగిలిన 32 మంది కాలేజీ కి వచ్చి పాల్గొన్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిపార్ట్మెంట్ అఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, – కాలికట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. కార్తికేయన్ మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ పర్యావరణానికి నిజమైన ప్రయోజనాలను అందిస్తుంది, ఎందుకంటే శక్తి సూర్యరశ్మి, గాలి మరియు నీటి వంటి సహజ వనరుల నుండి వస్తుంది అని, నిరంతరం భర్తీ చేయబడి, ఈ శక్తి వనరులు ఒక శతాబ్దానికి పైగా మనకు శక్తిని అందించిన నిలకడలేని, కార్బన్ విడుదల చేసే శిలాజ ఇంధనాలకు ప్రత్యక్ష వ్యతిరేకం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ రామా రావు మాట్లడుతూ "పునరుత్పాదక శక్తి అనేది సూర్యరశ్మి, గాలి, వర్షం, అలలు మరియు భూఉష్ణ వేడి వంటి సహజ వనరుల నుండి వచ్చే శక్తి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించుటకు తమను ప్రోత్సాహంచిన విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ వి విష్ణురాజుకి, వైస్ చైర్మన్ శ్రీ.రవిచంద్రన్ రాజగోపాల్ గారికి, కార్యదర్శి శ్రీ. ఆదిత్య విస్సం గారికి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ గారికి, ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు గారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గా ప్రకాష్ వోట్ అఫ్ థాంక్స్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ లక్ష్మి, డీన్ డాక్టర్ ఎన్. పద్మావతి, వివిధ విభాగాధిపతులు, కోఆర్డినేటర్స్ దుర్గా ప్రకాష్, ఫణి కుమార్, డాక్టర్ నరసింహ రాజు, డాక్టర్ ప్రగాస్పతి, బోధన మరియు సహాయక సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్, సీనియర్ అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనసంద్రమైన రావులపాలెం...కొత్తపేట

### ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి మద్దతుగా వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు..

కొత్తపేట,ఏప్రియల్ 22 రాయల్ జర్నలిజం: ఆర్వో (ఆర్డీవో) కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సోమవారం కొత్తపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు, ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అభిమానులు భారీగా తరలిరావడంతో రావులపాలెం సెంటర్ నుండి కొత్తపేట వరకు రోడ్డు జనసంద్రంగా మారింది. అభిమానుల హర్షధ్వానాల మధ్య, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా చిర్ల జగ్గిరెడ్డి నామినేషన్ దాఖలుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు మంచి చేసే నాయకులను ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటారని, రావులపాలెంలో జగనన్న బస్సుయాత్ర చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయని, ఇప్పుడు నా ఈ నామినేషన్ కు హాజరైన అశేష జనవాహినిని చూసి బెంబేలెత్తిపోయి మనం ఎన్ని కుట్రలు చేసినా జనాల నుండి జగ్గిరెడ్డిని, జగన్ ను దూరం



చెయ్యలేమని ఇంకా ఎన్ని కుట్రలు చెయ్యాలో అని ఆలోచిస్తుంటారని, ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా ఈ ఎన్నికలలో కూడా ప్రజల ఆశీస్సులతో, జగనన్న అండతో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన అశేష ప్రజానీకానికి, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా ప్రతినిధులు, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూసిన పోలీస్ సిబ్బంది, ఇతర అధికార సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఓటు వేయడం పౌరునిగా నైతిక బాధ్యత

భీమవరం,ఏప్రియల్ 22 రాయల్ జర్నలిజం: ఓటు నమోదు చేసుకోవడం బాధ్యత అని, అదే బాధ్యతతో ఓటు వేయడం కూడా అంతే ముఖ్యమని చినామిరం వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు నిర్వాహకులు భూపతిరాజు సత్యనారాయణ రాజు, గోట్టుముక్కల కృష్ణంరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా రెవిన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చినఅమిరం వృద్ధ ఆశ్రమంలో ఓటు విలువ దాని ప్రాముఖ్యత పోలింగ్ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ నూరు శాతం పోలింగ్ జరగాలని భారత ఎన్నికల కమిషన్ ప్రయత్నం చేస్తుందని, దీనిలో భాగంగానే వృద్ధులు వికలాంగులకు కూడా ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని అన్నారు.

## నాల్గవ రోజు నామినేషన్ల ప్రక్రియలో...



భీమవరం,ఏప్రియల్ 22 రాయల్ జర్నలిజం): నాల్గవ రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున మన్నే లీల రామ్ నరేంద్ర ఒక సెట్ నామినేషన్ పత్రాలను నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ కు అందజేయడం జరిగింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పాలకొల్లు నియోజకవర్గానికి ఒక అభ్యర్థి, తణుకు నియోజకవర్గానికి ఇద్దరు అభ్యర్థులు, ఆచంట నియోజకవర్గానికి ఒక అభ్యర్థి, ఉండి నియోజవర్గానికి ముగ్గురు అభ్యర్థులు, భీమవరం నియోజవర్గానికి ఇద్దరు అభ్యర్థులు, నరసాపురం నియోజవర్గానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ (ఏప్రిల్ 18) ప్రారంభమైననాటి నుండి 09–పార్లమెంటు నియోజక వర్గానికి ఈరోజుతో కలిపి మొత్తం ఏడుగురు అభ్యర్థులు తొమ్మిది సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం నుండి సోమవారం వరకు (ఆదివారం సెలవు) వరకు 37 మంది అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల రిటర్నింగు అధికారుల వద్ద నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు.

## గొప్ప సోషలిస్టు విప్లవకారుడు లెనిన్



భీమవరం, ,ఏప్రియల్ 22 రాయల్ జర్నలిజం): కారల్ మార్క్స్ రచనలు కమ్యూనిస్టు మేనిఫెస్టో,తదితర గ్రంధాల ఆధారంగా విప్లవోద్యమం ద్వారా రష్యాలో తొలి శ్రామిక రాజ్యాన్ని స్థాపించిన గొప్ప సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ 154 వ జయంతి సందర్భంగా సోమవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో సీపీఐ నాయకులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందరర్భంగా భీమారావు మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా రైతులు, శ్రామికులను సమీకరించి తిరుగుబాటు చేసి ప్రపంచంలోనే రష్యాలో తొలి సోషలిస్టు రాజ్యాన్ని నెలకొల్పిన ఘనత లెనిన్ కే దక్కుతుందని కోనాల కొనియాడారు. లెనిన్ స్ఫూర్తితోనే నేడు ప్రపంచంలో ఎన్నో దేశాల్లో సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్నారు. సమాజంలో పేదరికం , దోపిడీ, ఆర్థిక, సామాజిక అసమానతలు వున్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు. దోపిడీ,ధనిక,పేద తారతమ్యం లేని సమ సమాజం సోషలిజం తోనే సాధ్యమవుతుందని లెనిన్ నిరూపించాడన్నారు. భారత దేశ స్వాతంత్ర్య సాధనకు లెనిన్ ఎనలేని సహకారం అందించారన్నారు. లెనిన్ మరణానంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్ అభివృద్ధికి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎనలేని సహకారం అందించిందన్నారు. అనేక భారీ పరిశ్రమలు సోవియట్ రష్యా సహకారంతో భారత్ లో నెలకొల్పబడ్డాయన్నారు. నేటి సమాజంలో దేశంలో సంపద మొత్తం కొద్ది మంది కార్పోరేట్ చేతుల్లోనే కేంద్రీకృతం అవుతు ందని పేదలు మరింత పేదలుగా మారుతూ అసమానతలు తీవ్రమవుతున్న పరిస్థితుల్లో లెనిన్ చూపిన బాటలో పయనించడం ద్వారా శ్రామిక రాజ్య స్థాపనకు పూనుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, తిరుమాని కామేశ్వరరావు, ఛాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి



## రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక అల్లాబకష్

రాయల్ జర్నలిజం( రాయచోటి ) ఏప్రిల్ 22 : ఆర్ఎస్ఎస్ సంస్థ నుంచి ఉద్భవించిన మతతత్వ పార్టీ బిజెపిలో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ, తొత్తుగా మారిన వైకాపాకు ఓటుతో బుద్ధి చెప్పడానికి నేడు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకష్ అన్నారు. కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బండ్లపెంట పూల తోట మాదిగ పల్లె లో అయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఏ వీధి చూసిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన ఉందని ఆయన చెప్పారు. బిజెపి దత్తపుత్రులు జగన్, బాబు పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతయ్యే రోజులు దగ్గర పడ్డాయని, అన్నమయ్య జిల్లాల్లోని ఎంపీ తో పాటు అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం, మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద ఇంటికి మహిళలకు సంవత్సరానికిఒక లక్ష రూపాయలు నగదు బదిలీ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, యువ వికాసం ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2. 25 లక్షల ఉద్యోగులు భర్తీ, ఉపాధి హామీ పథకం కూలి రోజుకి 400 రూపాయలు కనీస వేతనం, వృద్ధులకు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ వికలాంగులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్, రైతులకు2 లక్షల వరకు రుణమాఫీ, రైతులకు పంట పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర అంతేకాదు ఆంధ్రప్రదేశ్ కు 10 సంవత్సరాలు ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి అల్లా బకష్ తెలియజేశారు.

# కారంచేడు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం



రాయల్ జర్నలిజం ( కారంచేడు) ఏప్రిల్ 22 : కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. పరువు గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు వేసవి దృశ్య మంచినీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు యూత్ సభ్యులు తెలిపారు కార్యక్రమంలో పర్చూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమర్ద్ యాప్ ద్వారా సమర్ధవంతమైన విధులు నిర్వహణ

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 22 : జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల వేళ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి " సమర్థ్ " యాప్ ను రూపొందించడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రాల వద్ద కాని ఇతర ప్రదేశాలలో ఏదైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే ఆ ప్రదేశాలకు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని శాంతిభద్రతలను పరిరక్షించే విధంగా యాప్ ను రూపొందించడం జరిగింది. జిల్లా ఐటి కోర్ విభాగం రూపొందించిన " సమర్థ్ " యాప్ ను సోమవారం నాడు జిల్లా క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రారంభించి, పోస్టర్ ను విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ సార్వత్రిక ఎన్నికల వేళ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ కోసం "సమర్థ్" మొబైల్ యాప్ రూపొందించడం జరిగిందన్నారు. సమర్థ్ మొబైల్ అప్లికేషన్ అనేది జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క లొకేషన్ లను ట్రాక్ చేయడానికి, సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను గుర్తించడానికి, యాప్ నుండి నేరుగా కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయడానికి, సమస్యాత్మక ప్రాంతాలకు తక్షణమే పోలీస్ బలగాలు చేరుకోవడానికి, శక్తివంతమైన, బలమైన మరియు నిజ-సమయ అప్లికేషన్ గా పనిచేస్తుందన్నారు. యాప్ పనిచేయు విధానం %ఽ% ప్రయోజనాలు మొత్తం జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క వివరాలు, మొబైల్ నెంబర్స్ యాప్ నందు పొందుపరచబడినవి తద్వారా పోలీస్



అధికారులు సిబ్బంది యొక్క రియల్ టైమ్ లొకేషన్ ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేయడం జరుగుతుంది. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల యొక్క వివరాలు స్పష్టంగా పొందుపరచబడినవి తద్వారా సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను సులువుగా గుర్తించవచ్చు. పోలింగ్ కేంద్రం నంబర్ ఎంటర్ చేస్తే ఆ పోలింగ్ కేంద్రం లొకేషన్ ఎక్కడ ఉంది, అక్కడికి ఏ విధంగా చేరుకోవాలి అనేది గూగుల్ మ్యాప్ ద్వారా నావిగేషన్ చేసుకోవచ్చు. పోలింగ్ కేంద్రం వద్ద ఏ పోలీస్ అధికారి విధులు నిర్వహిస్తున్నారు అనే విషయాలను తెలుసుకొని యాప్ ద్వారానే కాల్ చేసి వారితో మాట్లాడవచ్చు. ఎన్నికల సమయంలో ఏదైనా పోలింగ్ కేంద్రం వద్ద అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే అక్కడ విధులు నిర్వహించే అధికారి యాప్ లో వున్న బటన్ ప్రెస్ చేస్తే కంట్రోల్ రూమ్ కు వెంటనే సమాచారం చేరుతుంది. అప్పుడు యాప్ లో ఆ అధికారి ఎరుపు రంగులో సూచించబడతాడు తద్వారా దగ్గరలో ఉన్న స్పెషల్ స్ట్రైకింగ్ పార్టీ, స్ట్రైకింగ్ పార్టీ, మొబైల్ పార్టీ లలోనే పోలీసులు ఆ అధికారి వున్న ప్రదేశానికి సులువుగా చేరుకోవచ్చును. పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే యాప్ ద్వారా దగ్గరలో ఉన్న పోలీస్ అధికారుల వివరాలు తెలుసుకుని యాప్ లో కాల్ చేసి వారి సమాచారం తెలియపరచి వారి సహాయం పొందవచ్చు. యాప్ లో ప్రధానంగా నోటిఫికేషన్ అనే ఆప్షన్ ఉంటుంది దాని ద్వారా జిల్లాలోని హెూంగార్డు స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు మొత్తం 2000 మంది పోలీసులకు ఒకేసారి సందేశాలను పంపవచ్చు, మొబైల్ కి ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోయినా నోటిఫికేషన్ ద్వారా వారికి సమాచారం అందుతుంది. బటన్ ప్రెస్ చేయడం ద్వారా అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించవచ్చును. ఎన్నికల నియమావళికి సంబంధించిన సమాచారం, ట్రైనింగ్ మెటీరియల్ " సమర్థ్ " యాప్ లో పొందుపరచబడి జిల్లాలో వున్న 2000 మంది పోలీసులకు అందుబాటులో వున్నాయి. సమర్థ్ యాప్ లో ఎన్నికల నియమావళి, వివిధ చట్టాలకు సంబంధించిన సమాచారం, ట్రైనింగ్ మెటీరియల్, పై అధికారులు ఇచ్చిన ఆదేశాలను ఎప్పటికప్పుడు పొందుపరచడం జరుగుతుంది దానిని యాప్ ఉపయోగించే 2000 మంది పోలీసులు ఎప్పుడైనా చూసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పీ.విఠలేశ్వర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాసరెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి.బాలమురళీకృష్ణ, ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అర్ధాంగి శివలలితమ్మ కు ఘన సత్కారం

## సత్కరించిన మైనార్టీనాయ కులు పఠాన్ అజ్మతుల్లా ఖాన్ సతీమణి



ఉదయాక్షరం ప్రతినిధి ( రాయచోటి ) ఏప్రిల్ 22 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అర్ధాంగి గడికోట శివలలితమ్మ సోమవారం రాయచోటి మున్సి పాలిటీ పరిధిలోని నాయబ్ సాబ్ వీధిలో,మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్,అన్నమయ్య జిల్లా మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్,వైసిపి మున్సిపల్ కౌన్సలర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ అలి ఖాన్, మరికొంతమంది మైనార్టీ నాయకులతో కలసి ఆమె ప్రచారాన్ని నిర్వహించిన సందర్భంగా వైసిపి మైనార్టీ నాయకులు అజ్మతుల్లా ఖాన్, కుమారుడు పైరోజ్ ఖాన్ ల ఇంటికి వచ్చిన సందర్భంగా ఆమెకు తేనీటి విందు ఇచ్చి సగౌరవంగా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివ లలితమ్మ మాట్లాడుతూ రాయచోటి ముస్లిం మైనార్టీ సోదరుల, సోదరీమణుల అభిమానం, ఆప్యాయత, అనురాగం ఎల్లప్పుడు గడికోట కుటుం బంపై ఉండాలని కోరుకున్నారు. రానున్న ఎన్నికలలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని వారి కుటుంబ సభ్యులను శివ లలితమ్మ కోరారు. ఈ కార్యక్ర మంలో పలువురు వైసిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాకు చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరిక



పొన్నూరు,ఏప్రియల్ 22రాయల్ జర్నలిజం ఘనంగా పార్టీలోకి ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పొన్నూరు పట్టణంలోని పలు వార్డులకు చెందిన రాజేష్, %వీ% జాని, సయ్యద్ సమీర్, పి ఎస్ ఎస్ వి గుప్తా, కాయరితి, ఫయాజ్, మన్సూర్, ఆరిఫ్ గార్ల కుటుంబాలు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో మన పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# మహాశక్తితో మహిళలు మరింత శక్తివంతం అవుతారు

రాయల్ జర్నలిజం (జే పంగులూరు) ఏప్రిల్ 22 : మహాశక్తి పథకాలతో మహిళలు మరింత శక్తివంతంగా ఆర్థికంగా ఎదుగుతారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు జనకవరం గ్రామంలోని టిడిపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతు గా ఆమె ఆదివారం ప్రచారం చేశారు టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా కరపత్రాలు పంచారు మహిళలకు అన్ని రంగాల్లోనే అత్యధిక ప్రాధాన్యత నిచ్చే టిడిపి నేనని ఆమె అన్నారు ఆడపడుచులకు స్వతంత్రత ప్రతి భావనతో కూడిన సమజీవనం కల్పించాలని టిడిపి ఆశయమని ఆమె అన్నారు ఎన్టీఆర్ విద్యా ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వరకు టిడిపి పాలనలోనే తీసుకున్న నిర్ణయాలేనని చెప్పారు ఈ పథకాలన్నీ మహిళా శక్తిని చాటాయని చెప్పారు గత ఐదేళ్లలో రాష్ట్రంలోని పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో సామాన్యులు బతుకు బండిని లాగటం కష్టంగా మారిందన్నారు పేదలను కష్టాల నుంచి కట్టెకిచ్చేందుకే చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారన్నారు అధికారంలోకి రాగానే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం .ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం.



18 సంవత్సరాల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెల కు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం. తల్లికి వందనం ద్వారా సంవత్సరానికి ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి 15000 చొప్పున తల్లి ఖాతాలో జమ .మహిళా ఉన్నంత చదువుల కోసం వడ్డీ లేని రుణాలు అందించే . కలలకు రెక్కలు పథకాన్ని కూడా ప్రకటించారని. ఆమె అన్నారు మే 13న జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని .ఆమె. ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి జనసేన బిజెపి నేతలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ధాఖలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 22 : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి నాలుగో రోజైన సోమవారం రెండు నామినేషన్ లు దాఖలు అయ్యాయి. ఆయా రాజకీయ పార్టీల పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషాకు సమర్పించారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం నవతరం పార్టీ అభ్యర్థిగా నల్లమల్ల తిరుపతిరావు నామినేషన్ దాఖలు చేశారు. జై భీమ్ రావు భారత్ పార్టీ నుంచి పర్రె కోటయ్య నామినేషన్ వేశారు.

# కోనా సేవలు బాపట్లకు ఎంతో అవసరం



రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 22 : నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివృద్ధి చెందాలంటే శాసనసభ్యులుగా మరల కోన రఘుపతి గెలవాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి తన బాబాయ్ బాపట్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జరగబోయే ఎన్నికలు పేదవాడికి పెత్తందారులకు మధ్య జరుగుతుందని పెత్తందారులంతా ఏకమై పేదవాడికి జరిగే మేలును అడ్డుకుంటున్నారని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు మరొకసారి పట్టం కట్టబోతున్నారన్నారు. రాష్ట్రంలో పేదవాడిని నవరత్నాలు అనే పథకాల ద్వారా ఆదుకొని ఆర్థికంగా చేయూతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు బాపట్ల పట్టణాన్ని రాష్ట్ర కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి రాబోయే ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలను కూడా అదే విధంగా కోనా రఘుపతి అభివృద్ధి చేయబోతున్నారన్నారు ఈ సందర్భంగా ఆయనకు యాజలిలో మహిళలు బ్రహ్మరథం పెట్టారు సామంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కోన రఘుపతిని ఎంపీగా నందిగం సురేష్ ను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు ఆయన వెంట ఎంపీపీ వనజ, ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య, సర్పంచులు భాను ప్రసాద్ అంకమ్మ ఎంపిటిసిలు ఆసిఫ్, పేరాల సురేష్ మాజీ జడ్పిటిసి శివారెడ్డి నాయకులు బెనర్జీ,తాజ్, శ్యాం బాబు యాకోబు, ఇమ్రాన్ రవి ప్రసాద్ లక్ష్మారెడ్డి, జోగి బుజ్జిబాబు మల్లెల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 22 : ప్రజాస్వామ్యంలో జాతి, కుల, మతాలకు అతీతంగా ఎన్నికల ప్రాభవాన్ని నిలబెట్టేలా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. స్వీప్ కార్యక్రమం సోమవారం బాపట్ల మునిసిపల్ కార్యాలయంలో జరిగింది. ఓటర్లను చైతన్య పరిచేందుకు ఈవీఎం యంత్రం నమూనాతో ప్రత్యేకంగా రూపొందించిన ఓటర్ అవేర్నెస్ ఎలక్షన్ ఎయిర్ బెలూన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా ఆవిష్కరించారు. ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా గాలిలోకి ఎగిరే బెలూన్ ను ఆయన ఎగురవేశారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేసి ప్రారంభించారు. దేశ పౌరులమైన మనందరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకుంటానని ఓటర్లతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఓటు మన భవిష్యత్తును మార్చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా విలువ ఉందన్నారు. సామాజిక అభివృద్ధి వైపు నడవాలంటే ప్రతి ఒక్కరు మీ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి స్వేచ్ఛా యుత వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగంపై విశ్వాసంతో దేశ సంప్రదాయాలను గౌరవించాల న్నారు. ఓటు హక్కు వినియోగిం చుకోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు వేసేలా చైతన్యం రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, స్వీప్ జిల్లా నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి, ఐటి నోడల్ ఆఫీసర్ విష్ణు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు మంచినీటి చెరువులకు కలుషితమైన నీరు.



రాయల్ జర్నలిజం( కారంచేడు) ఏప్రియల్ 22 : కారంచేడు మంచినీటి చెరువులకు కలుషితమైన నీరు నింపుతున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు పంచాయతీ అధికారులు చెరువులకు ఎటువంటి క్లోరినేషన్ చేయకుండా దుర్గంధం వెరజల్లుతూ పచ్చటి రంగులో ఉన్న కలుషితమైన నీరు నింపడం వల్ల గ్రామంలో ప్రజలకు అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని అంటున్నారు. కారంచేడు పంచాయితీకి నిధులు ఉన్నప్పటికీ చెరువులకు నీరు నింపేటప్పుడు క్లోరినేషన్ ఎందుకు చేయడం లేదో అధికారులు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువులోని పాత నీరు బయటికి పంపకుండా పాత నీటిలోనే కలుషితమైన నీరు నింపటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు అధికారులు స్పందించి కారంచేడు మంచినీటి చెరువులకు క్లోరినేషన్ సేవించవలసిందిగా కోరుతున్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా !!

రాయల్ జర్నలిజం(జే పంగులూరు) ఏప్రిల్ 22 : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, పంగులూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఒకరికొకరు పోటీ పడుతూ, ఒకరి కంటే ఒకరు ఎక్కువ మార్కులు సాధించారు. మండలంలో మొత్తం ఆరు హై స్కూల్స్ ఉండగా, అందులో ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒకటి కమిటీ పాఠశాల. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు ఈ మండలం నుండి 379 మంది విద్యార్థులు హాజరు కాగా, అందులో 9 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించలేకపో యారు. మిగతా 370 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో రికార్డు సృష్టించారు. పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 72 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, ఒకరు ఫెయిల్ అయ్యారు. ఇందులో పూల నాగ ప్రణతి 585 మార్కులు సాధించి, అటు పాఠశాలలోనూ ఇటు మండలంలోనూ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో 13 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించగా, ఇద్దరు 550 కి పైబడి మార్కులు సాధించారు. ఇందులో తెలుగు 99, హిందీ 98, ఇంగ్లీషు 97 ,మ్యాథ్స్ 100 (3), సైన్సు 99, సోషల్ 100 మార్కులు ను విద్యార్థులు హైయెస్ట్ గా నిలిచారు. చందలూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మొత్తం 129 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 127 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు ఫైల్ అయ్యారు. ఇందులో జి .జాహ్నవి, జి చంద్రిక లు 576 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఇక్కడ పదిమంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించగా, 34 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. అత్యధికంగా తెలుగులో 99, హిందీలో 99, ఇంగ్లీషులో 99, మ్యాథ్స్ లో 100, సైన్స్ లో 96, సోషల్ లో 99 మార్కులు, విద్యార్థులు సాధించారు. బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 41 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, ఇందులో 40 మంది పాసయ్యారు. ఒక్కరు ఫెయిలయ్యారు. ఇందులో 578 మార్కులు సాధించి షేక్ గౌస్ బాషా పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధిం చారు. కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 68 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా, 64 మంది పాసయ్యారు. నలుగురు ఫెయిలయ్యారు. ఈ పాఠశాలలో 537 మార్కులు సాధించిన పి .యశ్వంత్ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. అలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 26 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ,26 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇక్కడ ఇద్దరు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, షేక్ నన్నేబి 561 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ముప్పవరం గ్రామంలోని పాటి బండ్ల శ్రీమన్నారా యణ చౌదరి కమిటీ పాఠశాలలో 43 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 42 మంది విద్యార్థులు పాసయ్యారు. ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యారు .ఇందులో దొంతగాని బ్రహ్మేశ్వరి 484మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. పరీక్షల్లో కష్టపడి చదివి, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 22 : కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం పేరలి పంచాయితీ మల్లెలవారిపాలెం గ్రామంలో గ్యాస్ లీక్ అయి పూర్తిగా గృహం దగ్ధం అయ్యి కట్టుబట్టలతో ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా సోమవారం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి కష్టాలలో ఉన్న బాధితులకు వివిధ సంఘాల వారు ఆర్థిక సహాయం చేయడంతో పాటు,వారి అవసరాలకు తగ్గట్టుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో అగ్ని ప్రమాద బాధితులకు రూ.5వెలు ఆర్థిక సహాయం అందజేసామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి,కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, షేక్ సుభాని, నరాల శెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

# అన్న బాధ్యత: ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న అప్పులపై షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు



కర్నూలు: ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న అప్పులపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మరోవైపు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైనా విమర్శలు గుప్పించారు. కర్నూలులో నిర్వహించిన న్యాయయాత్ర సందర్భంగా ఆమె మాట్లాడారు. కర్నూలుకు న్యాయరాజధాని అంటూ జగన్ కనీసం మంచినీళ్ళు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.తన అఫిడవిట్ లో పేర్కొన్న అప్పుల అంశంపై షర్మిల వివరణ ఇచ్చారు. నిజానికి చెల్లికి ఏ అన్న అయినా ఆస్తిలో వాటా ఇవ్వాలి.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉందన్నారు. మేనమామగా కూడా అన్నకు బాధ్యత ఉందని షర్మిల వ్యాఖ్యానించారు. కొందరు చెల్లికివ్వాల్సిన వాటాను కూడా తమదిగా భావిస్తారని జగన్‌ను పరోక్షంగా విమర్శించారు. చెల్లెళ్లకు కొసరు ఇచ్చి అది కూడా అప్పు ఇచ్చినట్లు చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.తనకు ఎలాంటి ఆస్తులు పంచారనేది కుటుంబం మొత్తానికి, దేవుడికీ తెలుసని షర్మిల వ్యాఖ్యానించారు. తమ పోరాటం ఆస్తుల కోసం కాదు, న్యాయం కోసమని షర్మిల స్పష్టం చేశారు. రేపు మాకు, మా పిల్లలకు ఏమవుతుందో తెలియదంటూ ఆందోళన వ్యక్తి చేసిన షర్మిల.. న్యాయం మొండిగా కోసం పోరాటం చేస్తున్నామన్నారు వైఎస్ షర్మిల.మరోవైపు,కర్నూలు న్యాయ రాజధాని పేరుతో జగన్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కర్నూలును స్మార్ట్ సిటీ చేస్తామన్నారని, కనీసం మంచినీళ్లు కూడా లేకుండా చేశారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా? అని షర్మిల ప్రశ్నించారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయి ఉంటే కర్నూలు వాసులకు నీళ్లు వచ్చేవన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు లేక యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ధ్వజమెత్తారు.ప్రతి సంవత్సరం జనవరికి జాబ్ క్యాలెండర్ అన్నారని, ఏదీ ఎక్కడ కనపడదే అంటూ షర్మల ఎద్దేవా చేశారు. ఆర్టీసీ, విద్యుత్‌తో పాటు అన్నింటి ఛార్జీలు పెంచారన్నారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకుంటున్నారని మండిపడ్డారు. చేసిన మోసం చాలదని ఇప్పుడు సిద్ధమంటూ బయల్దేరారని విమర్శించారు. ప్రత్యేక హోదా అని మోసం చేసినందుకు సిద్ధమా?, ఉద్యోగాలు ఇస్తామని మోసం చేయడానికి సిద్ధమా? దేనికి సిద్ధమంటున్నారని జగన్ సర్కారుపై షర్మిల విరుచుకుపడ్డారు.

# బళ్లారి శ్రీరాములు, భార్య ఒకే చోట పోటీ, భర్తకు బీజేపీ టిక్కెట్, భార్య ఇండిపెండెంట్, ఒకే ఇంట్లో ?



న్యూఢిల్లీ : కర్ణాటకలో రెండో దశలో జరగనున్న బళ్లారి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ పత్రాల సమర్పణ గడువు ముగిసింది. నామినేషన్ పత్రాల సమర్పణ తొలిరోజున బీజేపీ అభ్యర్థి బి.శ్రీరాములు, తరువాత శ్రీరాములు భార్య భాగ్యలక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తన నామినేషన్ తిరస్కరణకు గురవుతుందనే భయంతో శ్రీరాములు ఇన్ని రోజులు టెన్షన్ గా ఉన్నారు.బీజేపీ హైకమాండ్ టిక్కెట్ ఇచ్చినా ఎన్నికల అధికారులు తన నామినేషన్ పత్రాలు తిరస్కరిస్తారని మాజీ మంత్రి బళ్లారి శ్రీరాములు భయపడిపోయారు. అందుకే ముందుజాగ్రత్త చర్యగా ఆయన భార్య భాగ్యలక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పుడు శ్రీరాములు, శ్రీరాములు భార్య భాగ్యలక్ష్మిల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారుల దగ్గర ఆమోదం పొందాయి. తన భర్త నామినేషన్‌ను ఆమోదిస్తే భాగ్యలక్ష్మి తన నామినేషన్‌ను వెనక్కి తీసుకోవచ్చని తెలిపింది.అయితే నామినేషన్ పత్రాలు ఉప సంహరణ రోజు ఏం జరుగుతుందో వేచి చూడాలి అంటున్నారు బళ్లారి జిల్లా ప్రజలు. లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలకు వందలాది మంది నామినేషన్లు వేశారు. బళ్లారి లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి 11 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలనలో అమోదించారు. 11 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చివరి రోజుల ఆమోదించారు. ఈ వివరాలను బళ్లారి జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా తెలిపారు.బళ్లారి నగర కలెక్టరేట్‌లోని ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇ.తుకారాం, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి వాల్మీకి కృష్ణప్ప, బీజేపీ అభ్యర్థి బి. శ్రీరాములు, శ్రీరాములు భార్య భాగ్యలక్ష్మితో పాటు మొత్తం 11 మంది నామినేషన్ పత్రాలను ఆమోదించామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తెలిపారు.జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నామినేషన్ పత్రాలు క్రమబద్ధంగా ఉన్నాయని వివరించారు. ఇవే కాకుండా కర్ణాటక రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సి. చెన్నవీర, సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్ట్) పార్టీ అభ్యర్థి ఎ. దేవదాస్, ప్రహార్ జనశక్తి పార్టీ అభ్యర్థి మంజప్ప, నవభారత్ సేన అభ్యర్థి జి. స్వామి వారి నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్నాయి.

# తెదేపాలో భారీ చేరికలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 22 : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బాపట్ల తెలుగుదేశం పార్టీ లో చేరికలు ఉధృతం అవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తాలనే తిరిగి మళ్ళి కండువా కప్పి భారీ చేరికలు అని చెప్పుకుంటున్నారని వైకాపా శ్రేణులు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. ఇదే క్రమంలో సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ–జనసేన పార్టీ–బిజెపి పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి వేగేశన నరెంద్రవర్మ స్వగృహం వద్ద పలువురు నియోజకవర్గ ప్రజలు నరెంద్రవర్మ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరెంద్రవర్మ వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరెంద్రవర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచాలనే దృక్పథంతో పార్టీ లోకి చేరేందుకు ఉత్సాహం చుపిస్తున్నారన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు నాయుడు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ సెక్రటరీ రావి రాజగోపాల్ రెడ్డి,కోట గన్ సాయిబ్ రెడ్డి,కోట పుల్లారెడ్డి నాయుడు రమేష్ రెడ్డి, కోట గాంధీ రెడ్డి, భోగిరెడ్డి తిరుపతిరెడ్డి, పాల్గోన్నారు.

# 66,000 మంది భారతీయులకు అమెరికా పౌరసత్వం



వాషింగ్టన్: అమెరికా పౌరసత్వం పొందుతున్న వారిలో భారతీయులు రెండో స్థానంలో నిలిచారు. 2022లో మెక్సికో తర్వాత అత్యధిక మంది అక్కడి పౌరసత్వం పొందింది మనవారే.ఆ ఏడాదిలో 65,960 మందికి సహజీకృత సిటిజన్‌షిప్ లభించింది.అమెరికాలో 2022 నాటికి 4.6 కోట్ల మంది విదేశీయులు నివసిస్తున్నారు. 33.3 కోట్ల అగ్రరాజ్య జనాభాలో ఇది 14 శాతానికి సమానం. వీరిలో 2.45 కోట్ల మంది తమని తాము సహజీకృత పౌరులుగా పేర్కొన్నారు. మొత్తంగా ఆ ఏడాదిలో 9,69,380 మంది ఈ పద్ధతిలో అమెరికా పౌరులుగా మారారని స్వతంత్ర 'కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ ' నివేదిక వెల్లడించింది.2022లో 1,28,878 మంది మెక్సికన్లు అమెరికన్ పౌరులుగా మారారు. తర్వాత ఇండియా (65,960), ఫిలిప్పీన్స్ (53,413), క్యూబా (46,913), డొమినికన్ రిపబ్లిక్ (34,525), వియత్నాం (33,246), చైనా (27,038) ఉన్నాయి. అయితే, భారత్‌లో పుట్టి అమెరికాలో ఉంటున్నవారిలో దాదాపు 42 శాతం మందికి అక్కడి పౌరసత్వం పొందే అర్హత లేదని సీఆర్ఎస్ నివేదిక తెలిపింది. 2023 నాటికి గ్రీన్ కార్డు లేదా లీగల్ పర్మినెంట్ రెసిడెన్సీ ఉన్న 2,90,000 మంది భారతీయులు సహజీకృత పౌరసత్వం పొందే అవకాశం ఉందని పేర్కొంది.సహజీకృత పౌరసత్వం కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్య 2023 ముగిసే నాటికి 4,08,000గా ఉన్నట్లు సీఆర్ఎస్ నివేదిక తెలిపింది. 2023లో కొత్తగా 8,23,702 మంది ఎల్‌పీఆర్ ఉన్నవారు నేచురలైజేషన్ కింద పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 90 లక్షల మంది వరకు దానికి అర్హత ఉన్నప్పటికీ చాలా తక్కువ సంఖ్యలో అప్లికేషన్లను వచ్చాయని నివేదిక తెలిపింది.అమెరికా సహజీకృత పౌరసత్వం ఇచ్చేందుకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. జన్మించిన దేశంతో పాటు కనీసం ఐదేళ్ల పాటు ఎల్‌పీఆర్‌లు అయ్యి ఉండాలి. హొండురస్, గ్వాటిమాలా, వెనిజువెలా, మెక్సికో, ఎల్ సాల్వెడార్, బ్రెజిల్ వారికి తక్కువ ప్రాధాన్యం ఉంటుంది. వియత్నాం, ఫిలిప్పీన్స్, రష్యా, జమైకా, పాకిస్థాన్ వారికి అధిక ప్రాధాన్యం ఇస్తారు.

# కత్తితో గొంతు కోసుకొని కాంట్రాక్టు లెక్చరర్ ఆత్మహత్య



అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కేంద్రంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ ముదిరాజ్ కాలనీలో శనివారం రాత్రి కత్తితో గొంతు కోసుకుని కాంట్రాక్టు లెక్చరర్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆ ప్రాంతంలో కలకలం రేపింది.అనకాపల్లి పట్టణ ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం, కొత్తూరు పంచాయతీ ముదిరాజ్ కాలనీకి చెందిన గుత్తికొండ ఉమాదేవి విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలోని తాటిపూడి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. 2011లో వివాహమైనప్పటికీ ఏడాది కాలంలోనే భర్త నుంచి వేరుపడి, జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్న ఆమె శనివారం రాత్రి కత్తితో గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మృతి పలువురిని కలచివేసింది.విషయం తెలుసుకున్న తోటి అధ్యాపకులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇదిలా ఉండగా భర్త వేధింపుల కారణంగానే తన కుమార్తె బలవన్మరణానికి పాల్పడిందని మృతురాలు ఉమాదేవి తండ్రి స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతదేహానికి అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్టు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సిరియాలోని అమెరికా సైనిక స్థావరంపై రాకెట్ల దాడి!



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం మరింత తీవ్రమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇరాక్‌లోని ఓ ఇరాన్ అనుకూల సైనిక స్థావరంపై జరిగిన దాడులు మరవక ముందే ఇరాక్.సిరియాలోని అమెరికా స్థావరాలపైకి ఐదు రాకెట్లు ప్రయోగించినట్లు ఇద్దరు భద్రతా అధికారులు పేర్కొన్నారు. ఈశాన్య సిరియాలోని అమెరికా మిలిటరీ బేస్‌పై ఆదివారం ఇరాక్ ఐదు రాకెట్లను ప్రయోగించిందని తెలిపారు.ఇరాక్‌లోని జుమ్మర్ నగరం నుంచి సిరియాలోని అమెరికా మిలిటరీ బేస్‌పై రాకెట్ల ప్రయోగం జరిగినట్లు అంతర్జాతీయ మీడియా సైతం పేర్కొంది. ఇరాక్‌లో ఇరాన్‌కు మద్దతు ఇచ్చే గ్రూప్‌లు.. యూఎస్ దళాలపై ఫిబ్రవరిలో దాడులు చేయటం ఆపేసిన తర్వాత మళ్లీ తొలిసారి అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు ప్రత్నించినట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఇరాక్ ప్రధాన మంత్రి మహమ్మద్ షియా అల్ సుదాని అమెరికా పర్యటన ముగిసిన మరుసటి రోజే ఈ దాడులు జరపటం గమనార్హం.జుమ్మర్ నగరంలో ఓ ట్రక్కులో రాకెట్ లాంచర్ అమర్చి ఉందని భద్రత వర్గాలు పేర్కొన్నాయి. అదే విధంగా యుద్ధ విమానాలు ఆకాశంలో ఉన్న సమయంలో కాల్పులు జరపని రాకెట్ల పేలుడుతో ట్రక్కులో మంటలు చెలరేగాయని ఓ సైనిక అధికారి పేర్కొన్నారు. 'మేము ఈ ఘటనపై పరిశీలన చేస్తే?.. తప్ప ట్రక్కుపై యుద్ధ విమానాలు బాంబు దాడి చేశాయని నిర్ధారించలేము. తదుపరి విచారణ కోసం ట్రక్కును స్వాధీనం చేసుకున్నాం. వైమానిక దాడి వల్లనే ట్రక్కు ధ్వంసమైనట్లు ప్రథమిక విచారణలో తేలింది' అని ఇరాక్ సైనిక అధికారి తెలిపారు.ఇరాక్‌లోని ఓ ఇరాన్ అనుకూల సైనిక స్థావరంపై ఐదు దాడులు జరిగిన విషయం తెలిసిందే. కాల్సోబేస్‌పై జరిగిన ఈ దాడుల్లో హషద్ అల్‌షాబీ గ్రూపునకు చెందిన ఒకరు చనిపోగా 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఐసిస్ ఉగ్రసంస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ గ్రూపు ఇరాక్‌లో పనిచేస్తోంది. మరోవైపు.. ఈ దాడికి తమకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా స్పష్టంచేసింది. కాగా ఇస్ఫాహాన్ నగరంపై దాడి చేసింది ఇజ్రాయెలే అని తేలితే... ఆ దేశం తీవ్ర ప్రతీకార దాడులను ఎదుర్కోక తప్పదని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇక.. ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది.

# తిరుమలలో ఏనుగుల గుంపు హల్ చల్..

తిరుమల: తిరుమలలో ఏనుగుల గుంపు హల్ చల్ చేసింది. ఆదివారం తెల్లవారుజామున శిలా తోరణం వద్ద సంచరించిన ఏనుగుల గుంపు ఒక్కసారిగా అక్కడ ఉన్న ఇనుప కంచెను, చెట్లను నేల కూల్చి పార్క్ అంతా ధ్వంసం చేసి వెళ్లాయి.ఏనుగులు పార్క్‌లోకి రావడంతో శ్రీవారిపాదలు, శిలాతోరణం దర్శనానికి వచ్చిన భక్తులు కంగారు పడ్డారు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి తిరిగి అవి శిలతోరణం వద్దకు రాకుండా రక్షణ చర్యలు చేపట్టారు.ఏనుగుల సంచారంతో అప్రమత్తమైన టీటీడీ , విజిలెన్స్ అధికారులు ఆ మార్గంలో వెళ్లే వాహన దారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచిస్తున్నారు. గతంలో ఎలుగుబంటి, పులి ఇక్కడ సంచరించడంతో వచ్చే భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. అటవీ శాఖ అధికారులు భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఏనుగుల గుంపు శిలా తోరణంకు రావడంతో వాహనదారులతో పాటు భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. శ్రీవారి పాదాలు, శిలాతోరణం దర్శనానికి వచ్చే వారికి ఎటువంటి అపాయం జరగకుండా టీటీడీ అటవి శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సీఏఏపై అమెరికా నివేదిక.. భారత రాజ్యాంగ ఉల్లంఘున!




న్యూయార్క్: భారత ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చటం (సీఏఏ)లోని కొన్ని నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే అవకాశం ఉందని అమెరికా కాంగ్రెస్ (చట్టసభ)లోని స్వతంత్ర పరిశోధన విభాగం పేర్కొంది.నాలుగేళ్ల క్రితం భారత పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) మార్చిలో అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సీఏఏలోని కొన్ని నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయని అమెరికాకు చెందిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) విభాగం ఓ నివేదిక ప్రచురించింది.'పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)లోని కొన్ని కీలకమైన నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘింస్తున్నాయి. మూడు దేశాల నుంచి ముస్లింలు తప్ప మిగతా ఆరు మాతాలకు చెందిన వారికి పౌరసత్వం కల్పించటం రాజ్యాంగం ఉల్లంఘున. హిందూ మెజార్టీ దేశంలో ముస్లిం వ్యతిరేక అజెండా... భారత్ లౌకిక విధానం, అంతర్జాతీయ మానవ హక్కుల నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. భారత్‌లోని అధికార బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ చట్టం తీసుకువచ్చింది. కేవలం ఆమోదం పొందిన మతాలకు మాత్రమే సీఏఏ వర్తిస్తుంది. మిగతా వాటికి ఆ సౌలభ్యం లేదు. భారత్‌లోని లౌకిక ధర్మాన్ని దెబ్బతీసి హిందూ మేజార్టీ సమాజాన్ని స్థాపించాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది' అని కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) పేర్కొంది.కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) వ్యక్తం చేసే భావాలు స్వాతంత్రమైనవి.. వాటితో అమెరికా కాంగ్రెస్‌కు సంబంధం లేదని తెలిపింది. ఇక.. మార్చిలో సీఏఏ అమలు నోటిఫికేషన్ విడుదలైన సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. భారత్ ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై తాము పరిశీలన చేస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు.. సీఏఏ అమలుకు సంబంధించి అధికార బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశారు. సీఏఏను అమలు చేయవద్దని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. అయితే సీఏఏ అమలు వల్ల దేశంలో ఉన్న ప్రజలకు పౌరసత్వం రద్దు కాదని స్పష్టం చేసింది కేంద్ర ప్రభుత్వం.

# భారీగా పెరగనున్న ఫుడ్ ధరలు.. కారణం ఇదే అంటున్న నిపుణులు



అమరావతి : భానుడి భగభగలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. పగటిపూట బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. రాబోయే రోజుల్లో ఋతుపవనాలు ఆశాజనంగా ఉన్నప్పటికీ.. తీవ్రమైన హీట్ వేవ్ తప్పదని పలువురు నిపుణులు చెబుతున్నారు. 2024 ఏప్రిల్ – జూన్ మధ్య వేడి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ టెంపరేచర్ గత ఏడాదికంటే ఎక్కువ ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఎండ తీవ్రత ప్రజల మీద మాత్రమే కాకుండా.. పంటల మీద కూడా ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల కాఫీ, పాల ఉత్పత్తులు తగ్గుతాయి. రబీ సీజన్‌లో పండించే ప్రధాన తృణధాన్యాలలో ఒకటైన గోధుమల దిగుబడి కూడా క్షీణిస్తుందని పేర్కొన్నారు. దిగుబడులు తగ్గడం వల్ల శాఖాహారం మాత్రమే కాకుండా.. మాంసాహారం ధరలు కూడా భారీగా పెరుగుతాయని వెల్లడించారు.మార్చి నుంచి భారతదేశంలో విపరీతమైన వేడి పరిస్థితులు నెలకొన్నాయి. క్లైమేట్ ట్రెండ్స్ చేసిన కొన్ని అధ్యయనాల ప్రకారం ఉష్ణోగ్రతలు మాత్రమే కాకుండా.. అకాల వర్షాలు, వడగండ్ల వానలు కూడా పంట దిగుబడులకు కారణం అవుతాయని పేర్కొంది. ఎండలు పెరగటం వల్ల పాడి పరిశ్రమ కూడా దెబ్బ తింటుంది. పశుగ్రాసం కొరత, నీటి ఎద్దటి కారణంగా పాల ఉత్పత్తులు కూడా భారీగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. 2050 నాటికి తృణధాన్యాల దిగుబడి 9 శాతం, మొక్కజొన్న ఉత్పత్తి 17 శాతం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. తద్వారా నిత్యావసరాల ధరలు కూడా మునుపెన్నడూ లేనివిధంగా పెరుగుతాయని వెల్లడించారు. అయితే మారుతున్న వాతావరణాన్ని తట్టుకోగలిగే పంట రకాలను అభివృద్ధి చేస్తామని వ్యవసాయ మంత్రిత్వ శాఖ గత ఆగస్టులో పార్లమెంట్‌లో స్పష్టం చేసింది. తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతాయని చెబుతున్నారు.

# పురుగుల బియ్యం.. పాకిస్థాన్‌కు రష్యా వార్నింగ్!



మాస్కో: పాకిస్థాన్ నుంచి దిగుమతి చేసుకుంటున్న బియ్యంలో నాణ్యత లోపాలపై రష్యా ఆందోళన వ్యక్తం చేసింది. అందులో హానికర పురుగులు ఉన్నట్లు గుర్తించింది. ఈ సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో దిగుమతులను నిలిపేస్తామని హెచ్చరించింది. పాక్ బియ్యం అంతర్జాతీయ, స్థానిక ప్రమాణాలకు అనుగుణంగా లేదని రష్యా ప్రభుత్వ సంస్థ తేల్చిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇస్లామాబాద్ నుంచి దిగుమతి చేసుకున్న బియ్యంలో పురుగులు ఉన్నాయని ఆ సంస్థ పేర్కొంది.స్థానిక పాకిస్థాన్ దౌత్య కార్యాలయంలోని వాణిజ్య అధికారులు ఈ వ్యవహారంపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని మాస్కో డిమాండ్ చేసింది. నాణ్యత ప్రమాణాల ఉల్లంఘనకు అడ్డుకట్ట వేయాలని, వ్యవసాయ ఉత్పత్తుల భద్రతను నిర్ధరించేందుకు బియ్యం ఎగుమతి దారులందరూ తగు చర్యలు తీసుకోవాలని లేఖ రాసింది. ఇదే విషయాన్ని స్వదేశంలోని ప్రభుత్వ విభాగాలకు చేరవేసిన పాక్ దౌత్య కార్యాలయ అధికారులు.. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మన బియ్యం దిగుమతులపై మాస్కో నిషేధం విధించే అవకాశం తెలిపారు.ఆరోగ్య భద్రత కారణాలతో 2019లో పాకిస్థాన్ నుంచి బియ్యం దిగుమతులపై మాస్కో నిషేధం విధించింది. ఆహార నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని కారణంగా 2006లోనూ ఓసారి దిగుమతులను నిలిపేసింది. ఇదిలా ఉండగా.. బియ్యం ఎగుమతులపై గతేడాది భారత్ విధించిన నిషేధం.. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాక్‌కు కాసులవర్షం కురిపించింది. ఆ దేశ బియ్యానికి డిమాండ్ పెరిగింది. అమెరికా, బ్రిటన్, ఐరోపా దేశాల నుంచి ఆర్డర్లు వచ్చాయని ఎగుమతిదారులు చెప్పారు.

# 'హర్మోజ్'ను ఇరాన్ అడ్డుకుంటే.. ఇంధనం ధరలకు రెక్కలే!



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ వాణిజ్యంపై మరింత ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం భారత్ సహా పలు దేశాల్లో చమురు ధరలపై పడనున్నట్లు అంచనా.సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ దేశాల నుంచి అత్యధిక మొత్తంలో క్రూడ్ ఆయిల్‌ను భారత్ దిగుమతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే.ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్, రాకెట్ దాడులు.. అనంతరం ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘర్షణ వాతావరణం క్రమంగా పెరుగుతూనే ఉంది. ఈ చర్యలను కట్టడి చేసేందుకు పలు దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ తరుణంలో ఒకవేళ హర్మోజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా లేదా పాక్షికంగా అడ్డుకుంటే.. ముడి చమురు, ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) ధరలు పెరుగుతాయని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

**కీలక జలసంధి..**

ఒమన్–ఇరాన్ సముద్ర మార్గంలో హర్మోజ్ జలసంధి ఉంటుంది. దాదాపు 40 కి.మీ మేర ఇరుకైన ప్రదేశం ఉండగా.. అందులో 2. కి.మీలు నౌకల రాకపోకల కోసం నావిగేషన్ ఛానల్ ఉంటుంది. సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు రోజుకు 2.1కోట్ల (21మిలియన్) బారెళ్ల చమురు ఎగుమతి అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా రోజువారి వినియోగంలో ఇది 21శాతం. అంతర్జాతీయంగా ఎల్ఎన్‌జీ వినియోగంలోనూ 20శాతం ఇక్కడ నుంచే సరఫరా జరుగుతోంది.భారత్ అవసరాల్లో 85శాతం క్రూడ్ ఆయిల్ సౌదీ, ఇరాక్, యూఏఈ నుంచి వస్తుండగా.. ఖతార్ నుంచి వచ్చే ఎల్ఎన్‌జీ కూడా ఈ జలసంధి మార్గంలోనే వస్తుంది. ఈ నేపథ్యంలో ఒకవేళ 'హర్మోజ్' జలసంధిని ఇరాన్ అడ్డుకుంటే.. చమురు రవాణాకు ఎర్ర సముద్రం ప్రత్యామ్నాయంగా ఉంది. కానీ, ఎల్ఎన్‌జీ దిగుమతికి మాత్రం అటువంటి సౌలభ్యం లేదు. దీంతో భారత్‌లో ఇంధన ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

**రష్యాతో కాస్త ఊరట..**

ఇరాన్ పూర్తిగా లేదా పాక్షికంగా అడ్డుకుంటే.. క్రూడ్ ఆయిల్, ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) ధరలు పెరుగుతాయని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పేర్కొంది. తాజా పరిస్థితులతో ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో వీటి ధరలు పెరిగే ముప్పు ఉందని మూడీస్ కూడా అంచనా వేసింది.

# పాక్ ఆక్రమిత కశ్మీర్ మాదే.. ఎవరు ఆందోళన పడొద్దు..



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు భారత్‌తో కలిసి జీవించాలని డిమాండ్ చేస్తారని అన్నారు.ఎవరు కూడా ఆందోళన చెందవద్దు.. పీఓకే మాదే, అలాగే ఉంటుందన్నారు. భారతదేశం యొక్క బలం పెరుగుతోంది.. భారతదేశ ప్రతిష్ట ప్రపంచ వ్యాప్తంగా డెవలప్మెంట్ అవుతుందన్నారు. మన ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది.. ఇప్పుడు పీఓకేలోని మన సోదరులు, సోదరీమణులు స్వయంగా మనతో కలిసి రావాలని డిమాండ్ చేస్తున్నారని రాజ్ నాత్ సింగ్ వెల్లడించారు.కాగా, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన బహిరంగ సభలో కేంద్రమంత్రి రాజ్ సింగ్ సింగ్ ప్రసంగిస్తూ.. పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు చాలా వరకు క్షీణించాయన్నారు. మీరు ఏదైనా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, మొదట అక్కడ శాంతిభద్రతలు, పరిస్థితిని అదుపులోకి తీసుకు రావాలన్నారు. అలాగే, సందేశ్‌ఖాలీలో జరిగిన సంఘటనలను చూస్తుంటే.. బెంగాల్ లో మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం భద్రత కల్పించడం లేదు అనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇక, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ సియాచిన్‌కు బయల్దేరి అక్కడి ప్రాంతంలో మోహరించిన సాయుధ బలగాలతో మాట్లాడనున్నారు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో మొత్తం ఏడు దశల్లో ఓటింగ్ జరుగుతుంది. డార్జిలింగ్‌లో ఏప్రిల్ 26వ తేదీన రెండో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

# ఈవీఎంలకు భద్రత ఎలా ఉంటుంది? ఎలాంటి గదిని ఎంచుకుంటారు? ఆసక్తికర విషయాలు



అమరావతి : లోక్‌సభ ఎన్నికల తొలి దశ ఓటింగ్ ముగిసిన తర్వాత శుక్రవారం సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. వాటిని సురక్షితంగా ఉంచేందుకు ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్‌లను సిద్ధం చేశారు. ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలను ఉంచడానికి ఇది సురక్షితమైన ప్రదేశం. ఒక్కసారి ఈవీఎం మెషీన్‌ను ఇక్కడ ఉంచితే పక్షి కూడా దూరేందుకు అవకాశం ఉండదు. అంత భద్రత ఉంటుంది. దీన్ని స్ట్రాంగ్ రూమ్ అని పిలుస్తారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఇక్కడి నుంచి బయటకు తీసుకెళ్తారు. విశేషమేమిటంటే ఏ గదిని స్ట్రాంగ్ రూమ్‌గా మార్చలేం. దాని స్వంత ప్రమాణాలు కూడా ఉన్నాయి. మాకు తెలియజేయండి, ఓటింగ్ రోజు నుండి కౌంటింగ్ రోజు వరకు మీ ఓట్లు ఎలా రక్షించబడుతున్నాయి? వారి భద్రత ఎలా నిర్ధారించబడింది? ఇందులో రాష్ట్ర పోలీసుల పాత్ర ఏమిటి? ఎన్నికల సంఘం వారి భద్రతను ఎలా నిర్ణయిస్తుంది?

**డబుల్ లాకింగ్ సిస్టమ్‌తో కూడిన బలమైన గది**

ఈవీఎంలను ఉంచడానికి ఉపయోగించే స్థలం దాని స్వంత ప్రమాణాలను కలిగి ఉంటుంది. ఎన్నికల సంఘం ప్రకారం స్ట్రాంగ్‌రూమ్‌గా ఉండే గదికి ఒకే తలుపు ఉండాలి. ఇక్కడికి చేరుకోవడానికి వేరే మార్గం ఉండకూడదు. గదిలో డబుల్ లాక్ సిస్టమ్ ఉంది. ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలను ఇక్కడ ఉంచిన తర్వాత స్ట్రాంగ్‌రూమ్‌కు తాళం వేసి ఉంటుంది. దాని కీలలో ఒకటి దాని ఇన్‌ఛార్జ్, ఏడీఎం లేదా అంతకంటే ఎక్కువ స్థాయి అధికారి వద్ద ఉంటుంది. స్ట్రాంగ్‌రూమ్‌ను తయారు చేస్తున్నప్పుడు, వర్షం లేదా వరద నీరు సులభంగా బయటకు వెళ్లే విధంగా ఉండే గదిని ఎంచుకుంటారు. నీరు లోపలికి రాకుండా ఎత్తులో ఉండే గదిని ఎంచుకుంటారు. అలాగే అగ్ని ప్రమాదం కూడా ఉండకూడదు. గోడలకు ఎటువంటి నష్టం జరగకూడదు.

**స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రత ఎలా ఉంటుంది?**

స్ట్రాంగ్‌రూమ్ భద్రత కోసం 24 గంటలూ సీఏపీఎఫ్ సిబ్బందిని నియమించారు. సైనికుల కొరత ఉంటే ప్రభుత్వం నుండి డిమాండ్లు చేయవచ్చు. సైనికుల మోహరింపు మాత్రమే కాదు, స్ట్రాంగ్ రూమ్‌ను 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తారు. స్ట్రాంగ్‌రూమ్ ముందు భాగంలో కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేసి, దాని భద్రతను పర్యవేక్షిస్తారు. దాని భద్రత కోసం, CAPF సైనికులతో పాటు, రాష్ట్ర పోలీసులను కూడా విధుల్లో మోహరించారు. ప్రతి స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రతను నిర్ధారించడానికి, ఒక పోలీసు అధికారి మరియు ప్రభుత్వ అధికారి అన్ని సమయాలలో ఉంటారు. స్ట్రాంగ్ రూమ్‌కు మూడంచెల భద్రత ఉంటుంది. మొదటి సర్కిల్‌కు CAPF గార్డులు కాపలాగా ఉంటారు. రెండవ సర్కిల్‌లో పోలీసు బృందం, మూడవ సర్కిల్‌లో జిల్లాల కార్యనిర్వాహక దళానికి చెందిన గార్డులను మోహరించి ఉంటారు. ఈ విధంగా ఈవీఎం భద్రతలోకి ప్రవేశించడం అసాధ్యం. కెమెరాలు పర్యవేక్షణ కోసం 24 గంటలు ఆన్‌లో ఉంటాయి కాబట్టి స్ట్రాంగ్ రూమ్ భద్రతలో విద్యుత్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల నిరంతర విద్యుత్ సరఫరా తప్పనిసరి. ప్రధాన ఎన్నికల అధికారి విద్యుత్ బోర్డు చైర్మన్‌కు లేఖ రాసి విద్యుత్ కోత పరిస్థితి తలెత్తకుండా చూడాలని స్థానిక విద్యుత్ బోర్డును కోరుతారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా అక్కడికక్కడే జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేస్తారు.

# బెంగళూరు కేఫ్‌లో పేలుడు.. పాకిస్థాన్‌తో సంబంధాలపై ఆరా..




అమరావతి:గత నెలలో బెంగళూరు కేఫ్‌లో జరిగిన పేలుడు ఘటనలో ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వారి గురించి కీలకమైన అంశాలపై ఆరా తీస్తున్నారు.'కల్నల్' అనేది ఓ వ్యక్తి పేరు కాదు, కోడ్ నేమ్ అని తేలింది. ఈ ఉగ్రవాది (కల్నల్)కి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐతో సంబంధాలు ఉండవచ్చని దర్యాప్తు సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో కీలక సూత్రదారిగా ఆరోపించిన అబ్దుల్ మతిన్ తాహా, ముసావిర్ హుస్సేన్ షాజీబ్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.కాగా, చిన్న చిన్న మాడ్యూళ్లను రూపొందించడం ద్వారా ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) గ్రూపు ఉగ్రవాద కార్యకలాపాలను పునరుద్ధరించడంలో పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ సహకారాన్ని తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ISI గతంలో IS కార్యకర్తలుగా ఉంటూ.. భారతదేశంలో టెర్రర్ మాడ్యూల్స్‌ను విస్తరించినట్లు సమాచారం. అక్టోబరులో ఢిల్లీలో ఐఎస్ఐకు సంబంధించిన ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేయడం ద్వారా ఈ విషయం వెల్లడైంది. కాగా, వీరికి క్రిప్టో– వాలెట్ల ద్వారా డబ్బు పంపడమే కాకుండా.. దక్షిణ భారతదేశంలోని అనేక మంది యువకులను మతపరమైన అంశాలతో పాటు హిందూ నాయకులు, ప్రముఖ ప్రదేశాలపై దాడులకు ప్రేరేపించడం వెనుక అబ్దుల్ మతిన్ తాహా కీలక పాత్ర పోషిస్తున్నాడని దర్యాప్తు ఏజెన్సీకి చెందిన ఒక అధికారి తెలిపారు.

# ఏ ముఖం పెట్టుకొని ఉత్తరాంధ్రకు వస్తున్నారు?



అమరావతి: 'విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన వేల ఎకరాలను అమ్మేయాలని చెప్పి, దాన్ని అంపశయ్య మీదకు చేర్చిన సీఎం జగన్..ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని విశాఖకు వస్తున్నారు? నగరాన్ని గంజాయికి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారు. రాజధాని పేరుతో రుషికొండకు గుండుకొట్టి ప్యాలెస్ కట్టి ప్రజల్ని మోసగించారు. ఆయనకు విశాఖలో అడుగుపెట్టే అర్హత లేదు.సిద్ధం సభకు వస్తున్న జగన్‌ను ఉత్తరాంధ్ర ప్రజలే నిలదీయాలి' అని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం పిలుపునిచ్చారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'ఉత్తరాంధ్రకు జగన్‌రెడ్డి చేసిన వినాశనానికి ప్రత్యక్ష రూపం గంగవరం పోర్టు. లాభాల్లో నడుస్తున్న పోర్టును అదానీకి కట్టబెట్టి కమీషన్లు దండుకున్నారు. నేడు పోర్టు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయ'ని మండిపడ్డారు.'గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను అమ్మాక.. విశాఖ స్టీల్‌కు కోకింగ్ కోల్ దిగుమతి చేసుకునే ప్రత్యేక బెర్త్ లేకుండాపోయింది. 100 ఎకరాల స్టాక్‌యార్డునూ మాయం చేశారు. గతంలో హ్యాండ్లింగ్ ఛార్జి టన్నుకు రూ.270 ఉంటే, పోర్టును అమ్మాక అది రూ.350 అయింది.స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు సరఫరా నిలిచి, 90శాతానికి పైగా ఉత్పత్తి పడిపోయింది. గతంలో రోజుకు 14–15 వేల టన్నుల స్టీల్ ఉత్పత్తి అవుతుంటే.. జగన్ తిరోగమన చర్యల వల్ల 4 వేల టన్నులకు పడిపోయింది. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడవాల్సి ఉండగా, ఒకటే నడుస్తోంది.లక్ష టన్నుల కోకింగ్ కోల్ నిల్వలుండే పరిశ్రమలో ఇప్పుడు 4 టన్నులు మాత్రమే ఉన్నాయి. ప్లాంట్ ఎప్పుడైనా ఆగిపోయే పరిస్థితి వచ్చింది.

# 2008 Malegaon blast: NIA court issues warrant against Sadhvi Pragya Thakur

MUMBAI: A special NIA (National Investigation Agency) court on Monday issued a bailable warrant for arresting BJP MP Sadhvi Pragya Thakur, a prime accused in the 2008 Malegaon bomb blast, which killed six people and injured 101 persons.The warrant of ?10,000 was issued as the MP was not present in court despite directions to the contrary.During the hearing, Thakur's lawyer highlighted her fragile health and sought exemption from appearance before the court, annexing a photocopy of a letter issued by her Bhopal-based doctor stating she was suffering from dizziness but could travel at her own risk.Special NIA judge AK Lahoti rejected the plea and observed that though it was specifically directed that the accused must remain present in court on March 11, 2024, along with a medical certificate, neither she was present, nor was the original medical certificate produced on record.Thakur has remained absent on several court dates after she became a Member of Parliament, and even the recording of her statement under section 313 f the Criminal Procedure Code had to be deferred on account of her absenteeism.The blast for which the MP is facing trial occurred on September 29, 2008, when a powerful explosive device strapped to a motorcycle went off near a mosque in Malegaon located in Nashik district, about 200 km from Mumbai.Ramchandra Kalsangra, an absconding accused against whom proclamation has been issued, and Sandeep Dange - both residents of Indore in Madhya Pradesh - had allegedly planted the bomb on a bike belonging to Thakur, which Kalsangra had been using for two years prior to the incident.The prosecution had on September 14, 2023, closed its evidence against the seven accused - the BJP MP, Lt Col Prasad Purohit, Sudhakar Dhar Dwivedi, Major (retired) Ramesh Upadhyay, Ajay Rahirkar, Sudhakar Chaturvedi and Sameer Kulkarni.It examined 323 witnesses in all, among whom 37 turned hostile. The trial court has also recorded statements of the accused



under section 313 of the Criminal Procedure Code - to give them an opportunity to explain the circumstances and evidence brought against them during the trial.

# Night patrols, flag marches in Delhi after CAA implemented ahead of polls

NEW DELHI (ROYAL JOURNALISM): Paramilitary personnel conducted flag marches and night patrols in several places in Delhi after the central government on Monday notified the rules for the Citizenship Amendment Act, 2019 ahead of the upcoming Lok Sabha polls, news agency PTI reported.There was heavy security in northeastern Delhi and other parts of the national capital, including Jamia Millia Islamia and Shaheen Bagh, which were the epicentres of the anti-CAA protests in 2019-2020.Massive demonstrations against the CAA took place across the country after its bill was passed in Parliament on December 11, 2019. These protests continued until March 2020 when they fizzled out due to the Covid-19 lockdown restrictions.The CAA seeks to grant citizenship to Hindus, Jains, Christians, Sikhs, Buddhists and Parsis who came to India on or before December 31, 2014 from Bangladesh, Pakistan and Afghanistan.In early 2020, communal riots broke out in northeast Delhi over the issue, in which 53 people were killed and over 500 others were injured.After the Centre implemented the CAA on Monday, notifying the rules four years after the contentious law was passed, the police identified 43 hotspots in northeast Delhi and conducted patrols there.These areas incude Seelampur, Jaffrabad, Mustafabad, Bhajanpura, Khajoori Khas and Seemapuri, an official said."Police and paramilitary personnel are keeping a strict vigil to maintain law and order. We have identified 43 hotspots in northeast Delhi and night patrolling was comparatively high at these locations," Deputy Commissioner of Police (northeast) Joy Tirkey was quoted as saying by news agency PTI.

**JNU ISSUES ADVISORY**

The Jawaharlal Nehru University on Monday issued an advisory appealing to students to remain vigilant



and maintain "peace and harmony" on campus.Meanwhile, the Jawaharlal Nehru University issued an advisory, urging students to remain vigilant and maintain "peace and harmony" on campus."In view of the ongoing students' election process on campus and various events being organised by the student bodies, all stakeholders of the campus are appealed to remain vigilant and contribute to maintaining peace and harmony on campus," the university said in a statement."The administration firmly reiterates its commitment to zero tolerance towards any form of violence or indiscipline on campus and appeals to all stakeholders of the campus to desist from all such activities," it added.The advisory assumes significance as a section of students from several universities in the national capital held demonstrations against the CAA and the National Register of Citizens (NRC). The agitating students clashed with the police and demanded the government to roll back the legislation.

**GUWAHATI POLICE NOTICE OVER PROTEST**

Meanwhile, the Guwahati Police has given a legal notice to political parties who have called for a 'hartal' in Assam to protest against the CAA.The Opposition has slammed the government for notifying the CAA rules and questioned its timing in view of the upcoming Lok Sabha elections.

# sebi chief flags risk of bubble in stock market

NEW DELHI (ROYAL JOURNALISM): In addition to the recent action against NBFCs, the Enforcement Directorat e's ongoing investigation to find if proceeds of crime from the Mahadev betting case were routed into the smallcap and SME segments of the market also contributed to Monday's carnage.Stocks like Suzlon, NCC, Tata Investment Corp, HFCL and IIFL Finance were the top five contributors to the decline in the smallcap index.Buch also hinted that MFs could formulate a common policy to protect investors from risks of a bubble."Each mutual fund has trustees, who are looking out for the interests of the investors; they should sit down and formulate a policy. If each fund decides to have its policy on how to manage this risk, we are okay with it. We are okay if the industry wants to make a common policy... Our objective is that trustees are responsible for protecting the investors. In case we have to do anything, we will not do it without suitable public consultation," she said.Buch said that by 15 March, Sebi will make available a disclosure format on stress testing for small- and mid-cap funds. Investors will benefit from knowing how many days the funds would need to liquidate their underlying portfolios in the event of unfavourable mar-



ket conditions."In terms of the disclosure on stress testing, it is not a nudge, it is a directive. Disclosure is what we do as a fundamental way of operation. We are a disclosure-based regime. The objective is for the investor to take an informed decision. A disclosure format on stress testing for small- and mid-cap funds has been approved that is mandatory and not optional for any mutual fund," she emphasized.The stress tests would determine that were there to be significant redemption pressure, how would an MF cope with it if the underlying market for the securities isn't deep or liquid enough."That's the most significant risk that the mutual fund runs. The assessment was if there is an adverse environment and there is redemption pressure; we don't know, it could be anything. In such circumstances, while protecting investors, in terms of the first-mover advantage-the first one will always feel that 'I will have an advantage', which becomes a vicious cycle of attracting more and more redemption."Buch explained that the stress tests would determine how many days MFs would need to liquidate the investors' portfolios if prices fell and volumes jumped, say, three times above normal.The regulator also wants small and medium enterprises (SMEs) preparing to go public to disclose risk factors in greater detail to potential investors."Some more disclosure in terms of risk factors is required. For investors to understand that the SME segment is different from the mainboard, the regulations are different, the disclosures are different and, therefore, the nature of the risk is different," Buch said, while expressing concerns about instances of price manipulation in some SME IPOs.Twenty of 23 Tata Group stocks fell on Monday on reports of group holding company Tata Sons proposing to avoid a listing by September next year. The losses were particularly steep in companies with stake in Tata Sons. Tata Chemicals, which holds 3% in Tata Sons, fell 10.6%, Tata Power (-2.8%), Indian Hotels (2.5%) and Tata Motors (-1.1%).Separately, the regulator on Monday announced expanding the qualified stock broker (QSB) framework, that will bring more brokers under enhanced obligations. The move aims to bolster trust in the securities market, and strengthen the compliance culture among stock brokers.Parameters of proprietary trading volumes, compliance and grievance redressal scores will also be taken into account while classifying stock brokers as QSBs, a Sebi circular said. At present, there are five parameters for classifying a stock broker under the QSB framework -- total number of active clients, available total assets of clients, trading volumes of the stock broker (excluding the proprietary trading volume of the stock broker), and the end of day margin obligations of all clients. The regulator said the latest provisions will come into force in a risk-based, staggered manner to ensure smooth adoption and effective implementation for all the QSBs by providing enough time for them, based on their size, for making necessary changes.

# Two New Vande Bharat Express Trains To Start Operation Soon: Check Expected Route, Timing, Other Details

NEW DELHI (**ROYAL JOURNALISM**): Vande Bharat Express Latest News: Looking at its increasing demand in the recent past, the Indian Railways is planning to launch two new Vande Bharat Express trains soon.As per the latest reports, the first Vande Bharat Express will start operation in Jammu and Kashmir and the second one will be made operational from Kolhapur to Mumbai. Read in detail about these two new Vande Bharat trains on these two routes.

**Vande Bharat Express for Jammu and Kashmir**

One Indian Railways official said a Vande Bharat Express rake for Jammu and Kashmir will soon be launched by Integral Coach Factory (ICF). Addressing the employees on the 75th Republic Day, BG Mallya, General Manager, said that the ICF has two important projects in hand the first one is the Vande Metro project which will be a fully air conditioned inter-city train service and the second one is rolling out the first prototype of Vande Metro by March this year.Route, Timing of Jammu - Sri Nagar Vande Bharat Express :The route and timing of the launch of the Vande Bharat Express trains has not been fixed yet as the project is in primary stage.He added that the Vande Bharat Express with suitable modifications will be rolled out to suit the challenging climatic conditions that prevail therein.He also stated that despite several difficulties on the supply front, the ICF produced the 50th Vande Bharat rake last year, which was a significant accomplishment.

**Kolhapur to Mumbai Vande Bharat Train Details** :Last week, Maharashtra State Railways Minister Raosaheb Danve stated that the Vande Bharat Express train service will start soon from Kolhapur to Mumbai.Earlier, the new Mahalakshmi Express (LHB Coach) train service running from Kolhapur to Mumbai route was inaugurated by Danve by showing the green flag from Mumbai through audio visual medium.Giving more details, Danve said the DPR has prepared for the eight-kilometre road survey from Hatkanangle to Ichalkaranji and the survey work will also start soon.

**Vande Bharat Express From Kolhapur to Mumbai: Route and Timing**

The route and timing of the launch of the Vande Bharat Express train from Kolhapur to Mumbai have not been fixed yet as the project is in primary stage and everything will be clear after the survey is done.Operated by the Indian Railways, Vande Bharat Express is a semi-high-speed medium-distance superfast express service that is being run across the country. This short-distance train is a reserved, air-conditioned chair car service connecting cities that are less than 800 km (500 mi) apart or take less than ten hours to travel with existing services. The first train was inaugurated on 15 February 2019.About



the features of the train, the Vande Bharat Express trains are self-propelling Electric Multiple Units (EMU)s with eight or sixteen coaches. These trains were designed by the Research Design and Standards Organisation and is manufactured by Integral Coach Factory in Chennai.

**Vande Bharat Express Train Booking and Reservation Details:**Uncover the intricacies of booking tickets for the new Vande Bharat Express trains. Whether through online platforms or traditional methods.

# Maldives Loses Its Appeal For Indian Tourists



NEW DELHI (**ROYAL JOURNALISM**): Nearly a month after the major diplomatic row that erupted between India and Maldives, with the "boycott Maldives" trend on social media, China overtook New Delhi as the largest source market as more tourists thronged to the Island nation following the visit of President Mohamed Muizzu to Beijing.Earlier this month, tensions between the two neighbouring nations escalated as an unplanned trip by Prime Minister Narendra Modi to Lakshadweep drew criticism from some Maldivian ministers for intriguing the place, reported Hindustan Times.This triggered a fight on social media, where the Indian users called to boycott the Maldives and insisted on visiting Lakshadweep, which has similar geographical dynamics.India Slips to Fifth Position in Maldivian Tourism Rankings After Diplomatic RowIn the aftermath of the diplomatic row, where thousands of Indian tourists announced flight and hotel cancellations in favour of national interest, India has slipped four positions to fifth place in the list of top visitors to the Maldives .According to the weekly data released by the Maldivian Tourism Ministry, the latest figures show that China has now secured the third position with 12,299 visitors, accounting for 8.5 per cent of the market share, while India occupies the fifth position with 11,424 travellers and a 7.8 per cent market share in the Maldivian travel industry, according to The Print.The data could be interpreted as a diplomatic victory for Beijing, as the surge in Chinese tourists could be associated with the recent visit of President Muizzu, as reported by India TV.During his visit, Muizzu urged his Chinese counterpart Xi Jinping to increase the number of tourists visiting Male. "China was our (Maldives') number one market pre-Covid, and I request that we intensify efforts for China to regain this position," according to a readout posted on his official website.Before the COVID-19 pandemic, the top spot was held by China with over 2.80 lakh tourists, but it struggled to revive its domestic and foreign tourism due to a nearly four-year lockdown policy and the continued slowdown of its economy.As a result, Chinese touristseconomic slowdown.

# Tata Power shares hit fresh record high; here's what analysts say

NEW DELHI (**ROYAL JOURNALISM**): Shares of Tata Power Company Ltd rose 1.53 per cent to scale their new all-time high of Rs 387.75 in Tuesday's trade. At this price, the multibagger stock has gained 112.52 per cent from its one-year low of Rs 182.45, a level seen on March 28 last year.Tata Power's subsidiary -- Tata Power Renewable Energy -- has successfully commissioned a pioneering 1040 kW Bifacial Solar System project with Chengmari Tea Estate, Asia's largest tea estate. The company said it is "the first-ever installation of on-ground bifacial modules in eastern India."Technical analysts largely suggested optimistic views on the counter. "The stock has seen a very significant upmove. It is looking positive but one should not be aggressive in buying. Wait for some dip or profit-booking," Osho Krishan, Senior Research Analyst - Technical & Derivatives at Angel One, told Business Today TV.Separately, a market expert has selected Tata Power shares as his top pick from the renewable energy space following the announcement of Pradhanmantri



Suryodaya Yojana. "Tata Power is a very good play on the solar roof-top story. It is purely a direct play in this sector," Vinit Bolinjkar, Head of Research at Ventura Securities, said during an interaction with BT TV last week.The government has announced PM Suryodaya Yojana with a target of installing roof-top solar on 1 crore houses.Analysts from domestic brokerages also remained positive on Tata Power. India Ratings and Research upgraded the rating of the Tata Group firm's long-term issuer rating from 'IND AA' to 'IND AA plus', and maintained the stable outlook.IIFL Securities has upgraded Tata Power to 'Add'. "Tata Power stands out with its diversification strategy. We assume extension of section 11 for Tata Mundra until FY26, for which earnings move up by 32-45 per cent on unchanged coal prices. Tata Power is also benefited on two fronts: 1) likely pick up in power demand benefiting some of the IPPs which have unfavourable economics; 2) improvement in consumption plus lower AT&C losses leading to superior earnings in the distribution segment," said IIFL Securities.Brokerage Sharekhan expects the stock to touch the Rs 390 mark. "Tata Power plans to install 1.5-2 GW of renewable energy every year with a target to increase its renewable power portfolio to 70% of total portfolio by 2030. The company has set an aggressive growth target for next 3 years with Revenue/EBITDA/PAT expected to double by FY27 with 90% of PAT coming from core business (versus 40% in FY23) by FY27E," the brokerage said.Analysts at Antique Broking has raised their target price for Tata Power's stock to Rs 450 from Rs 422 earlier.

# Rice And Wheat Low In Food Value And High On Toxins: ICAR Study

NEW DELHI (**ROYAL JOURNALISM**): Scientists from the Indian Council of Agricultural Research have conducted a study that was reported in the Down To Earth magazine. This research has found that rice and wheat are low in food value and high in toxins.Both these food products are the staple diet of the people living in India. This result will come across as a major shocker to many people. ICAR scientists have confirmed that there is a drastic decline in essential micronutrients like zinc and iron in these food grains. Zinc and Iron have decreased by 33 percent and 27 percent in rice, and by 30 percent and 19 percent in wheat respectively. Another alarming fact is that scientists have also found very large concentrations (1493 percent) of arsenic in the rice. The scientists who contributed to this study are Sovan Debnath (a soil scientist) and the other 11 scientists at the ICAR. The scientists from the Bidhan Chandra Krishi Viswavidyalaya have also worked on this study. Bidhan Chandra Krishi Viswavidyalaya is one of the premier agricultural research institutes in West Bengal.The study pointed out that both food crops have lost up to 45 percent of their food value in the past 50 years or so. At this rate, the grains will not be present for human consumption by 2040, according to the estimate. The scientists have also analysed the health impact of this shift in the nutrient profiles of rice and wheat. They have warned that the impoverished staple grains could worsen the country's non-communicable diseases (NCDs). The term NCDs refers to a group of conditions that are not mainly caused by an acute infection. They result in long-term health consequences and often create a need for long-term treatment



and care.The study indicates that the Green Revolution has helped India achieve food security, by compromising its nutritional security. The study reported that breeding programs that focused on developing high-yielding varieties have altered the nutrient profiles of rice and wheat. These nutrient profiles have been altered to such an extent that their dietary

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# హను మాన్ గ్రాఫిక్ నవల.. రానా మైండ్‌లో ఏం ఉంది?

రానా దగ్గుబాటి ప్రతిభావంతుడైన నటుడు మాత్రమే కాదు.. అతడు ఎంటర్ ప్రెన్యూర్. సినీఔత్సాహికుడు. మంచి సినిమా ఎక్కడ ఉన్నా దానికి ప్రచారం కల్పించేందుకు రానా వెనకాడడు. ప్రతిభావంతులకు అతడి సహకారం అంతా ఇంతా కాదు. పరిశ్రమలో ట్యాలెంట్ ని గుర్తించి ప్రోత్సహించే గొప్ప నైజం అతడి సొంతం. ఇప్పటికే రానా చాలా సినిమాలకు మద్ధతుగా నిలిచారు. క్రియేటివ్ రచయితలు, దర్శకనిర్మాతలకు అండగా నిలిచారు. వారి విజయాల్లో కీలక భూమిక పోషించారు.తన స్నేహితుల కోసం రానా చాలా సహాయం అందిస్తుంటారు. బాహుబలి కోస్టార్ ప్రభాస్ కి అలాంటి సహకారం అందజేస్తున్నాడు. ఇటీవల కల్కి 2898 AD టీమ్‌ని SDCC 2023(కామిక్ కాన్ ) కి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు.ఉత్తర భారతదేశంలో హను-మాన్‌ని ప్రమోట్ చేశాడు. ఈ సినిమా దక్షిణాదితో పాటు, నార్త్ లో ఘనవిజయం సాధించడమే గాక, విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. అయితే హనుమాన్ సీక్వెల్ రిలీజ్ ముందు గ్రాఫిక్ నవల గురించి ఆసక్తికర చర్చ మొదలైంది.నిన్న రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, టింకిల్ కామిక్స్‌తో పాటు, మలయాళ సూపర్ హీరో మిన్నల్ మురళి గ్రాఫిక్ నవలను ముంబై కామిక్ కాన్‌లో ప్రారంభించారు. 2021లో విడుదలైన 'మిన్నల్ మురళి'లో టోవినో థామస్ ప్రధాన పాత్రలో నటించారు.

# విశాల్ రత్నం.. బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?



కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ తన సినిమాలని తమిళంతో పాటు తెలుగులో కూడా రిలీజ్ చేస్తూ ఉంటారు. రెండు భాషలలో కూడా విశాల్ కి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. విశాల్ చివరిగా మార్క్ ఆంటోనీ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకోగా తెలుగులో అంతగా క్లిక్ కాలేదు. లాంగ్ రన్ లో టోటల్ గా ఆ సినిమా 100 కోట్లకి పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది.ఆ సినిమా తర్వాత విశాల్ తనకి అలవాటైన కమర్షియల్ యాక్షన్ జోనర్ లో రత్నం మూవీతో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. సూర్యతో సింగం సిరీస్ సినిమాలు చేసి సక్సెస్ అందుకున్న మాస్ డైరెక్టర్ హరి దర్శకత్వంలో రత్నం మూవీ తెరకెక్కింది. తెలంగాణ, ఆంధ్రా సరిహద్దులో జరిగే గొడవల నేపథ్యంలో ఈ మూవీ కథ ఉండబోతోందని తెలుస్తోంది. గతంలో హరి దర్శకత్వంలో విశాల్ పూజ మూవీ చేసి హిట్ అందుకున్నారు.పూజ తరహాలోనే విలేజ్ బ్యాక్ డ్రాప్ లో మాస్ యాక్షన్ చిత్రంగా రత్నం మూవీని హరి ఆవిష్కరించాడు. ఈ సినిమా ఏప్రిల్ 26న తెలుగు, తమిళ్ భాషలలో ఏకకాలంలో రిలీజ్ అవుతోంది. ఈ సినిమాని తెలుగు రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలలో సొంతంగా రిలీజ్ చేస్తూ ఉండగా మరికొన్నిచోట్ల అడ్వాన్స్ బేసిస్ మీద రిలీజ్ చేస్తున్నారు.విశాల్ ప్రతి సినిమాకి తెలుగులో 4 నుంచి 5 కోట్ల మధ్యనే థీయాట్రికల్ బిజినెస్ జరుగుతూ ఉంటుంది. రత్నం ఓవరాల్ బిజినెస్ వేల్యూ 4 కోట్ల వరకు ఉంటుందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ఈ లెక్కన చూసుకుంటే రత్నం మూవీ తెలుగులో హిట్ టాక్ తెచ్చుకోవాలంటే 4.50 కోట్లు షేర్ కలెక్ట్ చేయాల్సి ఉంటుంది.ఈ సినిమాకి పోటీగా ఏప్రిల్ 26న పెద్ద సినిమాలు ఏవీ రిలీజ్ కావడం లేదు. ఆడియన్స్ అటెన్షన్ గ్రాబ్ చేయడానికి కావాల్సినంత స్కోప్ ఉంది. అయితే విశాల్ రత్నం మూవీ ప్రమోషన్ కోసం ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు తప్ప స్పెషల్ గా ప్రమోషనల్ ఈవెంట్స్ ఏవీ కూడా పెట్టడం లేదు. రత్నం ట్రైలర్ కూడా ఆశించిన స్థాయిలో ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదు.ఇలాంటి పరిస్థితిలో సక్సెస్ అందుకోవాలంటే మౌత్ టాక్ తో మాత్రమే సాధ్యం అవుతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. అలాగే తెలుగులో ఒకప్పుడు మినిమమ్ హిట్స్ అందుకున్న విశాల్ కనీసం బ్రేక్ ఈవెన్ కూడా చేయడం లేదు. కాబట్టి రత్నం సినిమా అతనికి చాలా ముఖ్యం. అలాగే డైరెక్టర్ హరి కూడా హిట్టు కొట్టి చాలా కాలం అయ్యింది. కాబట్టి అతను కూడా ఈ సినిమాతో బౌన్స్ బ్యాక్ అవ్వాలి అనుకుంటున్నాడు.

# టిల్లు క్యూబ్.. డైరెక్టర్ ఛేంజ్.. ఎవరంటే?




టాలీవుడ్ యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ.. సినీ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నా డీజే టిల్లు మూవీతో ఓవర్ నైట్ స్టార్ గా మారిన విషయం తెలిసిందే. ఈ సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయం సాధించి సిద్ధులో ఫుల్ జోష్ నింపింది. డీజే టిల్లు క్యారెక్టర్.. సినీ ప్రియులకు బాగా నచ్చేసింది. సిద్ధు కామెడీ టైమింగ్, యాక్టింగ్, డైలాగులకు ఫిదా అయిపోయారు.ఇటీవల ఈ సినిమా సీక్వెల్ టిల్లు స్క్వేర్ రిలీజైన సంగతి తెలిసిందే. మొదటి పార్ట్ కన్నా కూడా భారీ విజయం సాధించింది. సిద్ధు మరోసారి తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. హీరోయిన్ అనుపమ యాక్టింగ్, రాధిక ఎంట్రీ.. అలా అన్నీ క్లిక్ అవ్వడంతో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో మేకర్స్.. టిల్లు స్క్వేర్ సీక్వెల్ కూడా అనౌన్స్ చేశారు.ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్ గురించే చర్చ నడుస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో టిల్లు క్యూబ్ గురించి మాట్లాడారు సిద్ధు. టిల్లు సూపర్ హీరో అయితే ఎలా ఉంటుందనే పాయింట్ చుట్టూ సినిమా తిరుగుతోందని వెల్లడించారు. ఆ స్క్రిప్ట్ వర్క్ త్వరలో మొదలుపెడతానని చెప్పారు. దీంతో సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. అయితే టిల్లు క్యూబ్ డైరెక్టర్ ఎవరనేది మేకర్స్ ఇంకా క్లారిటీ ఇవ్వలేదు.ఫస్ట్ పార్ట్ ను విమల్ కృష్ణ తెరకెక్కించగా.. రెండో భాగాన్ని మల్లిక్ రామ్ డైరెక్ట్ చేశారు. ఇప్పుడు టిల్లు క్యూబ్ ను మరో డైరెక్టర్ తీయనున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మ్యాడ్ మూవీ దర్శకుడు కళ్యాణ్ శంకర్ టిల్లు క్యూబ్ ను తెరకెక్కించనున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం మ్యాడ్ స్క్వేర్ వర్క్ లో బిజీగా ఉన్నారు కళ్యాణ్ శంకర్. ఇటీవల ఈ సినిమా షూటింగ్ మొదలైనట్లు సితార ఎంటర్టైన్మెంట్స్ ప్రకటించింది.అయితే టిల్లు స్క్వేర్ కు డైలాగ్స్ అందించారు కళ్యాణ్ శంకర్. సెకండాఫ్ లో కొన్ని పంచ్ డైలాగ్స్ ఆయన రాసినవేనని టాక్. సిద్ధుకు బిగ్ హెల్ప్ చేశారని కూడా వార్తలు వచ్చాయి. మ్యాడ్ సీక్వెల్ అయ్యాక టిల్లు క్యూబ్ షూటింగ్ ను కళ్యాణ్ శంకర్ ప్రారంభిస్తారని తెలుస్తోంది. టిల్లు క్యూబ్ కోసం డైరెక్టర్ నే కాదు.. హీరోయిన్ కూడా మార్చేశారట మేకర్స్. మొత్తానికి మూడు చిత్రాలకు వేర్వేరు డైరెక్టర్లు, వేర్వేరు హీరోయిన్లు. మరి టిల్లు క్యూబ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో, ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

# చైతూ.. సూర్యుడిని అలా చూస్తూ..



అక్కినేని ఫ్యామిలీ నుంచి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా.. తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను సంపాదించుకున్నారు యంగ్ హీరో నాగ చైతన్య. కెరీర్ స్టార్టింగ్ నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం చైతూ.. తండేల్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. కార్తికేయ-2తో పాన్ ఇండియా రేంజ్? లో హిట్ కొట్టిన చందూ మొండేటి గ్రాండ్ గా, నేచురల్ గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.ఇప్పటికే పలు కీలక షెడ్యూళ్లు పూర్తి చేసుకున్న తండేల్ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. దసరా కానుకగా అక్టోబర్ లో ఈ మూవీ రిలీజ్ అవుతుందని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే రిలీజ్ డేట్ ప్లాన్ ను మేకర్స్ మార్చుకున్నారని ఇటీవల టాక్ వినిపించింది. క్రిస్మస్ వీక్ లో డిసెంబర్ 20వ తేదీన విడుదల చేయనున్నట్లు సమాచారం. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని తెలుస్తోంది.యధార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీ తెరకెక్కుతుండడంతో తండేల్ పై మంచి అంచనాలు నెలకొన్నాయి. రాజు అనే శ్రీకాకుళం మత్స్యకారుడి పాత్రను నాగ చైతన్య పోషిస్తున్నారు. అందుకోసం ఉత్తరాంధ్ర యాసను కూడా నేర్చుకున్నారు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్స్, షూటింగ్ పిక్స్ లో రగ్డ్ లుక్ లో కనిపించారు చైతూ. లాంగ్ హెయిర్, ఫుల్ గెడ్డంతో ఉన్నారు.తాజాగా ఇన్ స్టాలో స్పెషల్ ఫోటోను షేర్ చేశారు నాగ చైతన్య. అందులో సన్ సెట్ ను ఎంజాయ్ చేస్తున్నట్లు కనిపిస్తున్నారు. వైట్ టీ షర్ట్, గుబురు గడ్డం, వైట్ క్యాప్ పెట్టుకుని చైతూ ఉన్నారు. ప్రస్తుతం చైతూ పిక్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు ఫ్యాన్స్. పిక్ అదిరిపోయిందన్నా, తండేల్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. నెట్టింట చైతూ కూల్ ఫోటో ప్రస్తుతం తెగ చక్కర్లు కొడుతోంది.ఇక తండేల్ మూవీలో నేచురల్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్ గా యాక్ట్ చేస్తోంది. పల్లెటూరి అమ్మాయి పాత్రలో కనిపించనుంది. వర్కింగ్ స్టిల్స్ ను చూస్తుంటే.. సాయి పల్లవి తన రోల్ లో ఒదిగిపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు, నాగ చైతన్య గత మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఈ మూవీతో భారీ హిట్ కొట్టాలని ట్రై చేస్తున్నారు. మరి తండేల్ చిత్రం.. చైతూకు ఎలాంటి రిజల్ట్ అందిస్తుందో తెలియాలంటే వేచి చూడాలి.

# కంగువని తక్కువ అంచనా వేస్తున్నారా..?




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కొంత కాలంగా ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నాడు. ఫ్యాన్స్ మాత్రం సూర్య నుంచి ఒక కమర్షియల్ సినిమా కావాలని కోరుతున్నారు. వారి కోసమే ఈసారి పాన్ ఇండియా లెవెల్ లో తన వీర ప్రతాపం చూపించాలని ఫిక్స్ అయ్యాడు సూర్య. శివ దర్శకత్వంలో సూర్య హీరోగా చేస్తున్న సినిమా కంగువ. స్టూడియో గ్రీన్, యువి క్రియేషన్స్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా పీరియాడికల్ మూవీగా ఫిక్షనల్ స్టోరీగా రాబోతుంది.ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రాజెక్ట్ పై అంచనాలు పెంచేలా చేశాయి. ఐతే ఈ ఇయర్ రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్ లో కంగువ కూడా ఉంది. కానీ సినిమాపై బజ్ మాత్రం పెద్దగా లేదు. కోలీవుడ్ లో సూర్యకు ఉన్న ఫ్యాన్ బేస్ వల్ల అక్కడ కాస్త హడావిడి కనిపిస్తుంది తప్ప కంగువ సినిమాపై మిగతా చోట్ల పెద్ద హంగామా లేదు. అయితే ఇప్పటివరకు కంగువ నుంచి ఫస్ట్ గ్లింప్స్ మాత్రమే రాగా త్వరలో సినిమా నుంచి టీజర్ రిలీజ్ చేస్తారట.ఆ టీజర్ తోనే సినిమాపై అంచనాలను డబుల్ చేయాలని చూస్తున్నారు మేకర్స్. పాన్ ఇండియా సినిమాల రిలీజ్ క్లాష్ లో కంగువ ని లైట్ తీసుకుంటున్నారు కానీ కంగువ సినిమాను అంత తక్కువ అంచనా వేయడం కూడా కరెక్ట్ కాదు. ఎందుకంటే సూర్య ఏరి కోరి మరి ఈ సినిమా చేస్తున్నాడు. సినిమా పోస్టర్స్ కన్ ఫ్యూజ్ చేస్తున్నా సూర్య ఈ సినిమాతో పెద్ద టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది.సూర్య కంగువ సినిమా స్టోరీ, స్క్రీన్ ప్లే అంతా కూడా ఆడియన్స్ కు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తాయని అంటున్నారు. సూర్య కూడా తన నట విశ్వరూపం చూపిస్తాడని చెబుతున్నారు. దిశా పటాని హీరోయిన్ గా నటిస్తున్న కంగువ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ గా నిలవనుంది. కంగువ రిలీజ్ పై క్లారిటీ రాకపోయినా ఈ ఇయర్ సెకండ్ హాఫ్ లో పాన్ ఇండియా లెవెల్ లో బాక్సాఫీస్ ని షేక్ చేసే సినిమాల్లో కంగువ కూడా ఒకటిగా ఉంటుందని చెప్పొచ్చు. కంగువ తో సూర్య మరోసారి తన సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు. ఈ సినిమా తమిళంతో పాటు తెలుగులో కూడా భారీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

# కోల్‌కతాతో మ్యాచ్.. చర్చకు దారితీసిన కోహ్లి ఔట్ వివాదం!

ఐపీఎల్ 17వ సీజన్‌లో మరోసారి అంపైరింగ్‌పై విమర్శలు వచ్చాయి. తాజాగా కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బ్యాటర్ విరాట్ కోహ్లి (18: 7 బంతుల్లో 2 సిక్స్‌లు, ఒక ఫోర్) దూకుడుగా ఆడాడు.ప్రత్యర్థి నిర్దేశించిన 223 పరుగుల లక్ష్య ఛేదనను బెంగళూరు వేగంగా ప్రారంభించింది. కానీ, హర్షిత్ రాణా వేసిన (2.1వ ఓవర్) బంతిని ఆడబోయిన కోహ్లి బౌలర్‌కే క్యాచ్ ఇచ్చాడు. అయితే, ఆ బంతి నడుము కంటే పైకి వచ్చిందని.. థర్డ్ అంపైర్ నిర్ణయంపై కోహ్లి ఆగ్రహం వ్యక్తం చేశాడు. రివ్యూ కోసం థర్డ్ అంపైర్‌కు ఫీల్డ్ అంపైర్ రిఫర్ చేశాడు. సమీక్షలో బంతి సరైందేనని తేలింది. దీంతో అసహనంగా విరాట్ డగౌట్ బాట పట్టాడు. దీంతో సాంకేతికతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేయడం మొదలెట్టారు. ఈ క్రమంలో పలువురు మాజీ ఆటగాళ్లు, క్రికెట్ వ్యాఖ్యాతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

**స్పష్టత లేదు: ఏబీ డివిలియర్స్**

"విరాట్ ఔటైన బంతిపై 360 లైవ్ కార్యక్రమంలో వివరణ ఇద్దామని అనుకున్నా. కానీ, మరిచిపోయా. దీంతో ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నా. ఇక్కడ అంపైరింగ్‌తో ఎలాంటి సమస్యా లేదు. సాంకేతికతతోనే ఇబ్బందులు. వైడ్, ఎత్తు వంటి నిర్ణయాలను తీసుకొనేందుకు టెక్నాలజీని వాడుకోవడం బాగానే ఉంది. కానీ, ఈ మ్యాచ్‌లో ఇచ్చిన ఔట్‌పై మాత్రం స్పష్టత లేకపోవడంతోనే కొందరికి ఆగ్రహం తెప్పించింది. మరికొందరు అయోమయానికి గురి కావాల్సి వచ్చింది. బ్యాటర్ ఉన్న పొజిషన్‌ను పరిగణనలోకి తీసుకొని.. లైన్లను, బాల్ ట్రాకింగ్‌ను చూసి ఉంటే ఎలాంటి గందరగోళం ఉండేది కాదు" అని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు. అంబటి రాయుడు, నవ్‌జ్యోత్ సిద్ధూ ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు.

**ఇది లీగల్ డెలివరీనే: పఠాన్, హర్షా భోగ్లే**

ఏబీ డివిలియర్స్ అభిప్రాయానికి విభిన్నంగా భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్, క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే స్పందించారు. ఇర్ఫాన్ దీనిని దీనిని లీగల్ బాల్ అని తేల్చేశాడు. భోగ్లే మాట్లాడుతూ.. "టెక్నాలజీకి ధన్యవాదాలు. పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు లేకుండా చేసింది. ఇప్పుడు కూడా అంపైరింగ్ గురించి కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని నిర్మొహమాటంగా ఉపయోగించడంపైనే ఈ చర్చ సాగుతోంది. కోల్‌కతా-బెంగళూరు మ్యాచ్‌లో సరైన నిర్ణయమే వచ్చింది" అని వెల్లడించారు.

# 200+స్కోరు... చాలడం లేదు బాసూ!



ఒకప్పుడు టీ20ల్లో 180 పరుగులు చేస్తే భారీ స్కోరు చేసినట్లే. ఇప్పుడు 200ం టార్గెట్ నిర్దేశించినా గెలుస్తామనే భరోసా లేదు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో కొన్ని మ్యాచ్‌ల ఫలితాలను చూస్తే అలాగే ఉంది.ఒకటా.. రెండా.. తొమ్మిది మ్యాచుల్లో ఇలాంటి పరిస్థితే. అందులో మూడు హైదరాబాద్ ఆడినవే. రికార్డు స్కోరు చేసినా ఒకదశలో ఆ జట్టుకూ ఓటమి భయం తప్పలేదు మరి.ఐపీఎల్‌లో జట్టు అత్యధిక స్కోరు అంటే.. మొన్నీమధ్య వరకు 11 ఏళ్ల క్రితం నాటి గణాంకాలు చెప్పేవాళ్లు. ఈ ఏడాది ఆ రికార్డును సన్ రైజర్స్ హైదరాబాద్ రెండు సార్లు బద్దలుకొట్టింది. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు 17వ సీజన్‌లో పరుగుల వరద ఎలా పారుతోందో. ఆ జట్టు ఈ సీజన్‌లో 277.. 287.. 266.. 204 పరుగులు చేసింది. ముంబయి 246.. 234 స్కోర్లతో అదరగొట్టగా... బెంగళూరు ఓసారి 262 పరుగులు చేసింది. రాజస్థాన్ 224 కొట్టగా... కోల్‌కతా 272.. 223.. 208 చేసింది. చెన్నై ఓసారి 206 పరుగులు కొట్టగా.. పంజాబ్ ఓసారి 200 చేసింది. దిల్లీ కూడా 205 పరుగులతో 200ం క్లబ్‌లో చేరింది. ఇలా 8 జట్లు 16 సార్లు 200కిపైగా పరుగులు చేశాయి.

**కారణాలు ఇవేనా...**

'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనతో అదనంగా మరొక బ్యాటర్ జట్టులోకి వస్తున్నాడు. కోల్‌కతాతో మ్యాచ్‌లో జోస్ బట్లర్ 'ఇంపాక్ట్' ప్లేయర్‌గా వచ్చి శతకంతో జట్టును గెలిపించాడు. అలా ఈ రూల్ భారీ స్కోర్లకు ఓ కారణం అని చెప్పొచ్చు.పిచ్‌లు ఎక్కువగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటం కూడా మరో కారణం. అదేదో సినిమాలో చెప్పినట్లు కొడితే బౌండరీ అనేలా కొన్ని పిచ్‌లు రూపొందిస్తున్నారు. దీంతో బౌలర్లు చేష్టలుడిగి చూడాల్సిన పరిస్థితి.మరోవైపు బెంగళూరు లాంటి కొన్ని జట్లు పేలవమైన బౌలింగ్‌తో ఇబ్బందిపడటమూ భారీ స్కోర్లకు ఆజ్యం పోస్తోంది. పరుగులు నియంత్రణలో ఆ జట్టు తడబడుతోంది.బంతి ఎక్కడేసినా... మైదానం నలువైపులా బౌండరీ దాటించగలిగే నైపుణ్యాలను కొత్త కుర్రాళ్లు మెరుగుపర్చుకున్నారు. విభిన్నమైన షాట్లతో 360 డిగ్రీ ప్లేయర్లు అనిపించుకునే పనిలో పడ్డారు.చిన్న మైదానాలు, బౌండరీ డైమన్షన్లు కూడా కొండంత స్కోర్లకు కారణంగా చెబుతున్నారు. కౌ కార్నర్‌ను లక్ష్యంగా చేసుకుని షాట్లు ప్రాక్టీస్ చేసి.. భారీ షాట్లతో స్కోర్లు పెంచేస్తున్నారు.బౌలర్లకు వరంగా ఉంటుందనుకున్న 'రెండు బౌన్సర్ల' రూల్ బెడిసికొడుతోంది. షార్ట్ బంతులతో వారిని ఇబ్బంది పెడదామని భావించిన బౌలర్లకు అప్పర్ కట్‌లు, సూప్లా షాట్లతో ఆ బంతుల్ని బౌండరీలు దాటిస్తున్నారు.ఇక్కడో విషయం ఏంటంటే.. ఇన్నేసి పరుగులు చేసినా ఆ టీమ్‌లు భయపడ్డాయి అనే చెప్పాలి. ఎందుకంటే లక్ష్యఛేదనలో చివరి వరకు వచ్చి కొన్ని జట్లు ఆ లక్ష్యం అంత పెద్దదేమీ కాదు అనేలా ఆడాయి. కోల్‌కతా 208 చేస్తే.. హైదరాబాద్ 204 వరకు వచ్చేసింది. 277 పరుగుల రికార్డు స్కోరు చేసిన హైదరాబాద్‌కు ముంబయి సమాధానం 246. ఇక హైదరాబాద్ విసిరిన 283 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బెంగళూరు 262 వరకు వచ్చి వణికించింది. కోల్‌కతా 223 కొడితే.. రాజస్థాన్ అలవోకగా 224 కొట్టేసింది. అలాగే కోల్‌కతాపై బెంగళూరు 221 పరుగులు చేసి ఒక్క రన్ తేడాతో ఓటమిపాలైంది. దీంతో ఐపీఎల్‌లో 200ం స్కోరు కొట్టినా.. విజయం మీద నమ్మకం అంతంత మాత్రమే అని అంటున్నారు క్రికెట్ పరిశీలకులు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com